# రాజకీయ అనుబంధ మీడియా సంస్థలకు ప్రభుత్వ అడ్వర్ టైజ్ మెంట్లు నిషేధించాలి

**-తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ డిమాండ్**

**-టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్**



హైదరాబాద్ మార్చ్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం హైదరాబాద్ ఆర్టీసీ చౌరస్తాలోని రాష్ట్ర కార్యాలయంలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్ యుజెఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా తోకల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా కొమ్మల వాసు కుమార్, కోశాధికారిగా పాపని నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కు అనుబంధంగా ఇందిరా గాంధీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అదే విధంగా ఇప్పటి వరకు ఉన్న 18 జిల్లా కార్యవర్గాలకు తోడు మిగిలిన 15 జిల్లాలలో మహాసభలు నిర్వహించి కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానించారు. అదే విధంగా జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభ నిర్వహించి పూర్తిస్థాయి కార్యవర్గ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని తీర్మానించారు. వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న మీడియా సంస్థలకు ప్రభుత్వపరంగా ప్రకటనలు ఇవ్వవద్దని తీర్మానించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించి ంది. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన చేపడు తున్నపలు అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను రాష్ట్ర కార్యవర్గం అభినంది ంచింది. గత దశాబ్ద కాలంగా గత ప్రభుత్వ ఎలాంటి సహకారానికి నోచు కోని తెలంగాణలోని స్థానిక పత్రికలకు ఎంప్యానల్ మెంట్ కల్పించడం తోపాటు అడ్వర్ టైజ్ మెంట్లు విడుదల చేయాలని తీర్మానించారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి : జగదీష్‌రెడ్డి

సూర్యపేట, మార్చి 12: కాంగ్రెస్ పాలనలో(అనీనిణతీవబబ తీబీశ్రీవ) రైతులకు కన్నీళ్లే మిగిలాయి. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై సమీక్ష చేసే సోయి ముఖ్యమంత్రి, మంత్రులకు లేకపోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి మంత్రులపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతాంగాన్ని గాలి వదిలేసి.. వ్యాపారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఢిల్లీకి డబ్బు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. తక్షణమే రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి.. ఆయా జిల్లాల్లో మంత్రులు కరువు మీద సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. కర్ణాటక సీఎంతో ముఖ్యమంత్రితో మాట్లాడి.. ఆల్మట్టి నుంచి పది టీఎంసీలు నీరు విడుదల చేయించాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు.

# సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా శ్రీ ఏ ఎస్ రాజీవ్

న్యూఢిల్లీ, మార్చి 12:గౌరవ భారత రాష్ట్రపతి ఫిబ్రవరి 9, 2024 నాటి వారెంట్ ద్వారా మరియు సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ చట్టం, 2003లోని సెక్షన్ 4 (1) కింద లభించిన అధికారం ద్వారా శ్రీ ఏ ఎస్ రాజీవ్‌ను సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా నియమించారు.

సీ వి సి చట్టం 2003లోని సెక్షన్ 5 (3)లో ఉన్న నిబంధనను అనుసరించి భారత రాష్ట్రపతిచే అధికారం పొందిన సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్ ముందు శ్రీ ఏ ఎస్ రాజీవ్ 11 మార్చి 2024న విజిలెన్స్ కమీషనర్‌గా సభ్యత్వ ప్రమాణం చేసారు. శ్రీ అరవింద కుమార్, విజిలెన్స్ కమిషనర్ కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

శ్రీ ఏ ఎస్ రాజీవ్ సిండికేట్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, విజయా బ్యాంక్ మరియు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నాలుగు బ్యాంకులలో 38 సంవత్సరాల అనుభవం ఉన్న కెరీర్ బ్యాంకర్. అతను ఇండియన్ బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో, ఇండియన్ బ్యాంక్ అత్యల్ప నిరర్థక ఆస్తులు మరియు అత్యధిక మూలధన సమృద్ధి నిష్పత్తితో భారతదేశంలోని బలమైన మరియు అత్యంత లాభదాయకమైన బ్యాంకులలో ఒకటిగా అవతరించింది, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క ఎం డీ డ సీ ఈ ఓ గా గత 5 సంవత్సరాలలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఆర్ బీ ఐ యొక్క సత్వర దిద్దుబాటు చర్య నుండి విజయవంతంగా ఆవిర్భవించింది మరియు చిన్న-పరిమాణ బ్యాంకు నుండి బలమైన మధ్యతరహా బ్యాంకుగా బ్యాంకింగ్ గా తదుపరి కక్ష్యలోకి ప్రవేశించింది. అన్ని ప్రధాన వ్యాపార మరియు లాభదాయకత పారామితులలో అత్యుత్తమ ఆస్తి నాణ్యతను కలిగి దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచే పీ ఎస్ బీ గా బ్యాంక్ గా ఎదగటం లో ఆయన సమర్థవంత నాయకత్వ పాత్ర పోషించారు.ఆయన ఎక్సిం బ్యాంక్, న్యూ ఇండియా అస్యూరెన్స్ కో లిమిటెడ్ మరియు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో నామినీ డైరెక్టర్‌గా కూడా పనిచేశాడు. ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ అమలు కోసం ఆర్‌బిఐ ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ మరియు కోర్ గ్రూప్ మెంబర్‌గా కూడా ఉన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరియు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ చట్టం, 2003, సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ మరియు ఇద్దరు విజిలెన్స్ కమిషనర్ల నియామకాన్ని అందిస్తుంది. విజిలెన్స్ కమిషనర్ పదవీ కాలం నాలుగు సంవత్సరాలు లేదా పదవిలో ఉన్న వ్యక్తికి 65 ఏళ్లు వచ్చే వరకు వుంటుంది.

# మూడు నుండి ఆరు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు బాల్య సంరక్షణ

న్యూఢిల్లీ, మార్చి 12:భారతదేశంలో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించాలన్న లక్ష్యంతో జాతీయ విద్యా విధానం 2020 కి ప్రభుత్వం రూపకల్పన చేసింది. దేశ భవిష్యత్తు లో పిల్లలకు సముచిత పాత్ర కల్పించాలి అన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానానికి రూపకల్పన చేసింది. ఆరు సంవత్సరాల లోపు లోగా పిల్ల మెదడు 85% వరకు అభివృద్ధి చెందుతుంది. ఈ కాలాక అంశాన్ని గుర్తించిన మంత్రిత్వ శాఖ బాల్య సంరక్షణ, అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ దేశ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇఅఅఇ) వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రారంభించింది. ఈ కృషిలో భాగంగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బాల్య సంరక్షణ మరియు విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళిక ను , జన్మించిన నాటి నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ప్రారంభ బాల్య ప్రేరణ కోసం జాతీయ వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

మిషన్ శక్తి పల్నా, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (ఖఓఓఎజ) పథకాలతో పాటు మిషన్ సాక్ష్యం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 ద్వారా మిషన్ శక్తి కింద ఆరేళ్లలోపు వయస్సు లోపు పిల్లలు ఉన్న తల్లులు పిల్లలకు సాధికారత కల్పించడానికి మంత్రిత్వ శాఖ సహకారం అందిస్తుంది. దీనిలో భాగంగా శిక్షణ పొందిన సిబ్బంది రోజంతా అందుబాటులో ఉండే విధంగా తగిన విద్యా వనరులు, పోషకాహార ,సంపూర్ణ పిల్లల అభివృద్ధి కోసం పిల్లలకు సమగ్ర సంరక్షణ కార్యక్రమాలు అమలు చేస్తారు. దేశవ్యాప్తంగా 13.9 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖ, ఆరేళ్లలోపు 8 కోట్ల మంది చిన్నారుల అవసరాలు తీరుస్తోంది.

మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లల కోసం రూపొందించిన ఈసిసిఈ 2024 జాతీయ పాఠ్యాంశాలు ఫౌండేషన్ స్టేజ్ 2022 (ఔఅఈ-ఈూ) కోసం నేషనల్ పాఠ్య ప్రణాళిక ప్రకారం పిల్లలకు భౌతిక, అభిజ్ఞా, భాష, అక్షరాస్యత, సామాజిక-మానసిక, సాంస్కృతిక అంశాలు, సానుకూల అలవాట్లు లాంటి అంశాలు కలిగి ఉంటాయి. సరళంగా ఉపయోగించడానికి సులువుగా ఉండే విధంగా పాఠ్య ప్రణాళికలు, కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తూ బోధన సామగ్రిని సిద్ధం చేసి అంగన్‌వాడీ కేంద్రంలో ఈసిసిఈ నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా కార్యక్రమం అమలు జరుగుతుంది. ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యలకు పిల్లలను తీర్చిదిద్దడానికి సన్నాహకంగా ఆటల ద్వారా పిల్లలకు ఆనందం, ఆహ్లాదం కలిగించే విధంగా పాఠాలు నేర్పిస్తాం. దీనివల్ల ప్రారంభ సంవత్సరాల్లో పిల్లలు ఎలా నేర్చుకుంటారు అని తెలుస్తుంది. 8 వారాల రీన్‌ఫోర్స్‌మెంట్, 4 వారాల ప్రారంభ అంశాలతో 36 వారాల బోధన జరిగేలా ప్రణాళిక అమలు చేస్తారు. ఒక వారంలో 5+1 రోజుల ఆటలు, ఒక రోజులో మూడు బ్లాక్‌ల యాక్టివిటీలతో కూడిన వారపు క్యాలెండర్ తో పాఠ్యప్రణాళిక రూపొందించింది. కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రం, గృహం, ఇండోర్ మరియు అవుట్‌డోర్ విధానంలో పిల్లలు, శిక్షకులు కలిసి విద్యా కార్యక్రమాలు అమలు చేస్తారు. పురోగతిని ,సమీక్షించడం, బోధన విధానాలు, పిల్లలు సాధించిన విజయాలు గుర్తించడం కోసం ప్రత్యేకమైన బలమైన అంచనా సాధనాలు అందుబాటులోకి వస్తాయి. ప్రతి కార్యకలాపంలో దివ్యాంగుల పిల్లలపై ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారు. వారికి అవసరమైన మరింత శిక్షణ అందించే అంశానికి ప్రత్యేకప్రాధాన్యత ఇస్తారు. నెలవారీ ఈసిసిఈ కార్యక్రమాల నిర్వహణలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తారు. దీనివల్ల ఇళ్లల్లో పిల్లలు సులువుగా నేర్చుకోవడానికి అవకాశం కలుగుతుంది.

జన్మించిన నాటి నుంచి మూడు సంవత్సరాల వరకు వయస్సు ఉన్న పిల్లల కోసం రూపొందించిన 2024 నేషనల్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఎర్లీ చైల్డ్‌హుడ్ స్టిమ్యులేషన్ 2024లో సంరక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తల కోసం సమగ్ర ప్రణాళిక అమలు జరుగుతుంది. సంపూర్ణ ముందస్తు ఉద్దీపన కోసం, ప్రతిస్పందించే సంరక్షణ మరియు ప్రారంభ అభ్యాసానికి అవకాశాల ద్వారా, పిల్లల శరీరం మరియు మెదడు యొక్క సరైన అభివృద్ధి కోసం సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది సంరక్షణ మరియు ఉద్దీపన పూర్తి అవగాహన కల్పించి, సమస్యలు పరిష్కరించి ఆచరణాత్మక ప్రణాళిక అందిస్తారు. పిల్లలు ఎలా ఎదుగుతారు, అభివృద్ధి చెందుతారు, మెదడు అభివృద్ధి , ప్రాముఖ్యత ,సంరక్షణ , ఆవశ్యకతపై అంగన్వాడీ కార్యకర్తలకు ప్రాథమిక అవగాహనను అందించడానికి ప్రణాళిక అమలు జరుగుతుంది. ప్రేమ, చర్చ, ఆట, సానుకూల మార్గదర్శకత్వం ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు విధులు నిర్వర్తిస్తారు. . ఇంటి సందర్శనలు, నెలవారీ సమావేశాలు, కమ్యూనిటీ ఆధారిత ఈవెంట్‌లు మొదలైనవాటితో సహా అన్ని సంప్రదింపు కార్యక్రమాల ద్వారా ఇంటి లోపల అలాగే అంగన్‌వాడీ కేంద్రం లేదా క్రీష్ వద్ద నిర్వహించే 36 నెలల వారీగా వయస్సు-ఆధారిత కార్యకలాపాలు అమలు జరుగుతాయి. ప్రతి కార్యకలాపంలో దివ్యాంగుల పిల్లలపై ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తారు. వారికి అవసరమైన మరింత శిక్షణ అందించే అంశానికి ప్రత్యేకప్రాధాన్యత ఇస్తారు.

పత్రాలను అంతర్గత కమిటీ , అభివృద్ధి భాగస్వామి సహకారంతో మద్దతుతో పత్రాలనునేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పబ్లిక్ కోఆపరేషన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ ( ఎన్ఐపిసిసిడి ) సిద్ధం చేసింది. పాఠ్యాంశాలను మరింత సరళంగా, కార్యాచరణ ఆధారితంగా, ఎక్కువ దృష్టాంతాలు,తక్కువ వచనాన్ని ఉపయోగించి అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి సేకరించిన అభిప్రాయాలకు అనుగుణంగా రూపొందించారు. కొత్త పాఠ్యాంశాలు, వ్యవస్థపై అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎన్ఐపిసిసిడి శిక్షణ ఇస్తుంది.

పోషన్ ట్రాకర్‌లో పాఠ్యాంశాలు, వ్యవస్థ భాగంగా మారుతాయి. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం కమ్యూనిటీలో ఒక శక్తివంతమైన అభ్యాస కేంద్రంగా ఉండేలా, పిల్లలందరికీ అధిక-నాణ్యత ఈసిసిఈ సేవలు అందించడానికి అంగన్‌వాడీ కార్యకర్తలను బలోపేతం చేయడానికి, తగిన సహకారం అందించడానికి మంత్రిత్వ శాఖ చర్యలు అమలు చేస్తుంది.

# జార్ఖండ్‌లోని ఖుంటిలో రూ.2500 విలువైన రెండు వరుసల జాతీయ రహదారుల ప్రాజెక్టుల ఆధునికీకరణకు శంకుస్థాపన

న్యూఢిల్లీ, మార్చి 12:ఆధునిక మౌలిక సదుపాయాలను నిర్మించడం ద్వారా జార్ఖండ్ అభివృద్ధికి ఊపునిస్తూ, నిన్న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జార్ఖాన్‌లోని ఖుంటిలో రూ.2500 కోట్ల రూపాయల కంటే ఎక్కువ వ్యయంతో రెండు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసినట్టు కేంద్ర రోడ్డు రవాణా ఉ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఒక పోస్ట్ వెల్లడించారు. శ్రీ అర్జున్ ముండా, సీనియర్ నాయకుడు శ్రీ కరియా ముండా, పార్లమెంటు సభ్యుడు శ్రీ సుదర్శన్ భగత్ మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో పనులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన శంకుస్థాపన చేశారు. ఈరోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులలో తుపుదన నుండి కుండియాబర్తోలి సెక్షన్ (ఖుంటి బైపాస్‌తో సహా) 4-లేనింగ్ నిర్మాణం మరియు బీరో నుండి ఖుంటి సెక్షన్ వరకు విస్తరించడం మరియు అప్‌గ్రేడేషన్ చేయడం తదితర పనులు ఇందులో ఉన్నాయి. బెరో నుండి ఖుంటి సెక్షన్‌ను నిర్మించడం వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది తగ్గించడంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఖాంటి బైపాస్ నిర్మాణం వల్ల స్థానిక ఉత్పత్తులు మార్కెట్‌లోకి చేరడం సులభతరం అవుతుంది, దీని వల్ల ఈ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతుంది.ఈ ప్రాజెక్టుల మూలంగా సమయం మరియు ఇంధనాన్ని ఆదా చేస్తాయి, దీనివల్ల కాలుష్యం తగ్గుతుంది. ఆధునిక మరియు అధిక నాణ్యత గల రహదారులు సులభమైన మరియు సురక్షితమైన రవాణాను నిర్ధారిస్తాయి. ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సాహం లభిస్తుంది, ఉపాధి, వ్యవస్థాపకతలకు అవకాశాలు కల్పిస్తాయని మంత్రి తెలిపారు.

# కేసీఆర్ కరీంనగర్‌లో అడుగుపెట్టగానే ఈ నేల పులకించింది: గంగుల




కరీంనగర్, మార్చి 12: కేసీఆర్ కరీంనగర్‌లో అడుగుపెట్టగానే ఈ నేల పులకించిపోయిందని బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కదనభేరి సభలో గంగుల కమలాకర్ ప్రసంగిస్తూ.. 2001లో తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీని స్థాపించినప్పుడు కేసీఆర్ ఈ కరీంనగర్ గడ్డ నుంచే సింహగర్జన చేశారని, ఆ తర్వాత విజయవంతంగా లక్ష్యాన్ని సాధించారని గంగుల గుర్తుచేశారు.

దళితబంధు, రైతుబంధు లాంటి పథకాలను కేసీఆర్ ప్రభుత్వం ఇక్కడి నుంచే ప్రారంభించి సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసిందని చెప్పారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం ఈ కరీంనగర్ గడ్డ నుంచే కదనభేరి మోగించేందుకు సీఎం వచ్చారని అన్నారు. ఈ కదనభేరితో లోక్‌సభ ఎన్నికల కదనరంగంలో దూకి ఘన విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. పార్లమెంటులో కొట్లాడి కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా మార్చిన ఘనత అప్పటి మన ఎంపీ నోద్‌కుమార్‌కే దక్కుతుందని గంగుల అన్నారు.

# గత 10 ఏళ్లలో గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించిన బొగ్గు రంగం

న్యూఢిల్లీ, మార్చి 12:దేశ ఇంధన అవసరాలను నెరవేరుస్తూ, అదే సమయంలో గణనీయమైన ఉపాధి వృద్ధికి చోదకంగా ఉండటంలో భారత బొగ్గు రంగం కీలక పాత్ర పోషించడాన్ని కొనసాగిస్తోంది. మార్చి 6, 2024 నాటికి విశేష స్థాయిలో 900 ఎంటిల బొగ్గు దేశంలో ఉత్పత్తి అయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1 బిటికిపైగా ఉత్పత్తి మైలు రాయిని సాధించే అవకాశాలున్నాయని అంచనాలు సూచిస్తున్నాయి. ఉత్పత్తిలో ఈ పెరుగుదల అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడటమే కాకుండా, దేశవ్యాప్తంగా బొగ్గు అధికంగా ఉన్న ప్రాంతాలలో గణనీయమైన ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది.

భారత ప్రభుత్వం బొగ్గు ఉత్పత్తి చేసే ప్రభుత్వ రంగ సంస్థలు (పిఎస్‌యూ)లు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్ (అనుబంధ సంస్థలతో సహా), ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్ (అనుబంధ సంస్థలతో సహా), ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ 128,236 కాంట్రాక్టు కార్మికులు సహా 369,053 మంది వ్యక్తులతో కూడిన కార్మిక శక్తిని కలిగి ఉన్నాయి. అదనంగా, ఈ రంగం 3.1 లక్షల మంది పింఛనుదారులకు తోడ్పాటునందిస్తూ, సామాజిక సంక్షేమ, జీవనోపాధులపై దాని గణనీయ ప్రభావాన్ని నొక్కి చెప్తుంది.

ఇటీవలి సంవత్సరాలలో, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు విస్తృతమైన నియామక డ్రైవ్‌ను చేపట్టడం ద్వారా 2014 నుంచి ఫిబ్రవరి 2024వరకు 59,681 సిబ్బందిని తమ కార్మిక శక్తిలో చేర్చుకుంది. ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్న నిబద్ధతను ప్రతిఫలిస్తూ అదే సమయంలో ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ 4,265మందిని నియమించింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిషన్ మోడ్ రిక్రూట్‌మెంట్ చొరవ కింద కోల్ ఇండియా లిమిటెడ్ దాని అనుబంధ సంస్థలు 5,711 వ్యక్తులను నియమించడం ద్వారా నియామకాల ప్రయత్నాలు ఉధృతం కావడాన్ని వీక్షించింది. అదే సమయంలో, ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ ఉపాధి అవసరాలను తీర్చడంలో చురుకైన విధానాన్ని ప్రదర్శిస్తూ.661 మంది సిబ్బందిని నియమించుకుంది.

పెరుగుతున్న డిమాండ్ కారణంగా బొగ్గు గనుల్లో మైనింగ్ కార్యకలాపాలు పెరగడం అన్నది రానున్న సంవత్సరాలలో ఉపాధి వృద్ధిని పెంచడాన్ని కొనసాగిస్తుంది. ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను అందించడమే కాకుండా, మైనింగ్ కార్యకలాపాలు గణనీయమైన పరోక్ష ఉపాధిని కూడా సృష్టిస్తూ, దేశవ్యాప్తంగా సామాజిక- ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తాయి. బొగ్గు రంగం విస్తరిస్తున్నందున సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడానికి, స్థిరమైన జీవనోపాధి ద్వారా వేలాదిమంది జీవితాలను మార్చడానికి కట్టుబడి ఉంది.

# మొహాలీలోని నేషనల్ అగ్రి ఫుడ్ బయోటెక్నాలజీ ఇన్ స్టిట్యూట్ (ఎన్ ఎ బి టి) లో తొలిసారిగా 'నేషనల్ స్పీడ్ బ్రీడింగ్ క్రాప్ ఫెసిలిటీ'

న్యూఢిల్లీ, మార్చి 12:ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, వారికి ఆర్థిక సాధికారతను కల్పించడం, అగ్రి స్టార్టప్ లను ప్రోత్సహించడం వంటి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రాధాన్యాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీనివల్ల రైతులు తమ పంటను గుణాత్మకంగా, పరిమాణాత్మకంగా మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందన్నారు.

బయోటెక్నాలజీ వేగవంతమైన విత్తన సదుపాయం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఉత్తర భారత రాష్ట్రాలైన పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాలకు ఉపయోగకరంగా ఉంటుంది" అని జితేంద్ర సింగ్ అన్నారు. “వేగవంతమైన సంతానోత్పత్తి పంట పద్ధతులను అమలు చేయడం ద్వారా వాతావరణ మార్పులను తట్టుకోగల అధునాతన పంట రకాల అభివృద్ధిని వేగవంతం చేయడం ద్వారా పంట అభివృద్ధి కార్యక్రమాలలో పరివర్తనాత్మక మార్పులను ఈ సదుపాయం పెంచుతుంది" అని ఆయన అన్నారు.“డి బి టి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎన్ ఎ బి ఐ 'క్లైమేట్ రెసిస్టెంట్ క్రాప్స్ ' టెక్నాలజీని అభివృద్ధి చేసింది. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా రైతులు ఒక నిర్దిష్ట సీజన్ లో పంటను పండించడాన్ని నిరోధించలేరు. వాతావరణ అనుకూలత తో సంబంధం లేకుండా వ్యవసాయం చేసే స్వేచ్ఛ వారికి ఉంటుంది" అని మంత్రి అన్నారు.

డాక్టర్ జితేంద్ర సింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని సంస్థలు ఇటీవల సాధించిన విజయాలను వివరిస్తూ, “ మన సంస్థలు ఆధునిక జన్యు పద్ధతుల ద్వారా పండ్లు, పువ్వులు పంటల సాగులో ప్రత్యేక సాంకేతికతలను కలిగి ఉన్నాయి" అని అన్నారు. సిఎస్ఐఆర్ పాలంపూర్ 'తులిప్' సాగు విజయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, కె బి సి టీవీ సిరీస్ లో అవార్డు గెలుచుకున్న సిఎస్ఐఆర్ లక్నో '108-రేకుల కమలం'ను అభివృద్ధి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా భారతదేశంలో వ్యవసాయ సంప్రదాయ వృత్తికి ఆధునిక శాస్త్ర సాంకేతిక సాధనాలను జోడించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన చెప్పారు.

''బయో-మాన్యుఫ్యాక్చరింగ్, బయో-ఫౌండ్రీ భారతదేశ భవిష్యత్తు బయో-ఎకానమీని నడిపిస్తాయి. హరిత వృద్ధిని ప్రోత్సహిస్తాయి" అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు అనుబంధంగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని సంప్రదాయ పరిజ్ఞానంతో మిళితం చేయడంపై ప్రధాని మోదీ ఇచ్చిన ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని మంత్రిత్వ శాఖ సమన్వయ, సమీకృత విధానంతో పనిచేస్తోందని తెలిపారు.

2014లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత బయో ఎకానమీ గత పదేళ్లలో 13 రెట్లు పెరిగి 2024 నాటికి 130 బిలియన్ డాలర్లకు చేరుకుందని జితేంద్ర సింగ్ తెలియచేశారు.

ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. “ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. రానున్న సంవత్సరాల్లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. అందువల్ల భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం సహకారం కీలకం" అన్నారు.

బయో ఎకానమీ ప్రాముఖ్యతను మోదీ ప్రభుత్వం గుర్తించిందని, అందువల్ల ఇటీవలి 'ఓట్ ఆఫ్ అకౌంట్-బడ్జెట్'లో బయో మాన్యుఫ్యాక్చరింగ్ కోసం ప్రత్యేక పథకానికి కేటాయింపు ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

వ్యవసాయ రంగ ఉత్పాదకతలో పరివర్తనాత్మక పురోగతి, విలువ జోడింపుకు వీలు కల్పించడంలో నబీ వంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

ఈ సదుపాయం ఎ) వ్యవసాయ, బయోటెక్నాలజీ పరిశోధన, మెరుగైన పంట రకాలు, ఉత్పత్తుల అభివృద్ధిలో నిమగ్నమైన భారతదేశంలోని ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, ప్రముఖ పరిశ్రమలకు చెందిన శాస్త్రవేత్తలు పరిశోధకులకు, బి) పంట అభివృద్ధికి కృషి చేస్తున్న మొక్కల పెంపకందారులకు, సి) అధిక దిగుబడి, పోషక లక్షణాలతో కొత్త వంగడాలను స్వీకరించడానికి దోహదం చేస్తున్న అభ్యుదయ రైతులకు ప్రత్యక్షంగా సహాయపడుతుంది.

ఖచ్చితమైన నియంత్రిత వాతావరణాన్ని (కాంతి, తేమ, ఉష్ణోగ్రత) ఉపయోగించి సంవత్సరానికి నాలుగు పైగా పంటలను సాధించడానికి గోధుమలు, వరి, సోయాబీన్, బఠానీ, టమోటా వంటి కొత్త వంగడాలను అభివృద్ధి చేయడానికి వేగవంతమైన సంతానోత్పత్తి పంట సదుపాయాన్ని ఉపయోగిస్తారని, ఖచ్చితమైన నియంత్రిత వాతావరణాన్ని (కాంతి, తేమ, ఉష్ణోగ్రత) ఉపయోగించి సంవత్సరానికి నాలుగు తరాలకు పైగా పంటను సాధించవచ్చని నబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అశ్వనీ పరీక్ తన ప్రసంగంలో తెలిపారు.

ఎన్ ఎ బి ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అశ్వని పరీక్ మాట్లాడుతూ, ఖచ్చితమైన నియంత్రిత వాతావరణాన్ని (కాంతి, తేమ, ఉష్ణోగ్రత) ఉపయోగించి గోధుమ, వరి, సోయాబీన్, బఠానీ, టమోటా మొదలైన కొత్త రకాలను అభివృద్ధి చేయడానికి, సంవత్సరానికి నాలుగు తరాల కంటే ఎక్కువ పంటలను సాధించడానికి.స్పీడ్ బ్రీడింగ్ క్రాప్ సదుపాయం ఉపయోగించబడుతుందని చెప్పారు.

'అటల్ జై అను సంధాన్ బయోటెక్ (ఉనాతి) మిషన్ (పోషణ్ అభియాన్), జమ్మూకశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా తదితర ప్రాంతాలకు బయోటెక్ కిసాన్ హబ్ లకు నబీ సంస్థ గణనీయంగా దోహదపడింది.

# నవశకం ప్రారంభించాం.. సాధ్యంకాని పొత్తులు సుసాధ్యం చేశాం : పవన్ కల్యాణ్

అమరావతి, మార్చి 12: ఏపీలో రాజకీయంగా నవశకాన్ని ప్రారంభించామని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మంగళగిరిలో మాట్లాడారు. సాధ్యంకాని పొత్తులు సుసాధ్యం చేశామని పేర్కొన్నారు. భీమవరంలో రామాంజనేయులు రాక తమ పార్టీకి ఎంతో కీలకమని అన్నారు.

గతంలో తాను పోటీ చేసిన భీమవరం నుంచి గెలిచి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేదని అన్నారు. అన్యాయం జరిగితే యుద్ధం చేయడం నాకు తెలుసు.. తప్పులు చేసే వ్యక్తిని ప్రశ్నించకుంటే సమాజాన్ని ఎవరూ మార్చలేరని వెల్లడించారు. ఒక వ్యక్తి చేసిన తప్పు అతని కులం, వర్గంపై పడుతుందని అన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవరును హతమార్చి జైలుకు వెళ్లి రాగా అతడికి జేజేలు పలకడం ఏం సంకేతాలు ఇస్తోందని ఆరోపించారు.రౌడీయిజం పోయేదాక భీమవరాన్ని వదలనని పేర్కొన్నారు. భీమవరానికి రౌడీలు కాదని. బాధ్యత గల వ్యక్తులు ఎమ్మెల్యేగా రావాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో జగన్ పోవాలి. భీమవరంలో గ్రంథి శ్రీనివాస్ పోవాలని అన్నారు.

# 43 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

న్యూఢిల్లీ, మార్చి 12: రానున్న లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక కసరత్తును కాంగ్రెస్ వేగవంతం చేసింది. 43 మంది అభ్యర్థులతో మంగళవారం రెండో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఈ జాబితాలో రాజస్థాన్, అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల అభ్యర్థులకు చోటు దక్కింది.

రెండో జాబితాలో మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్ కుమారుడు నకుల్ నాథ్‌కు చింద్వారా నుంచి అభ్యర్థిత్వం లభించగా రాజస్థాన్ జలోర్ నుంచి మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్‌ను బరిలో దింపింది.

ఇక కాంగ్రెస్ రెండో జాబితాలో రాజస్థాన్ నుంచి 10 మంది అభ్యర్థులు ఖరారయ్యారు. వీరిలో ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన రాహుల్ కస్వన్ పేరు ఉండటం గమనార్హం. టాంక్-సవోయి మాధాపూర్ నుంచి హరీష్ మీనాను కాంగ్రెస్ ఎంపిక చేసింది.

# సింగపూర్‌లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



హైదరాబాద్, మార్చి 12:సింగపూర్‌లో స్థిరపడ్డ తెలుగు బ్రాహ్మణులు మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సింగపూర్ తెలుగు బ్రాహ్మణ సమాజంగా ఏర్పడి మహాశివరాత్రి పండుగ రోజున శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం 6 గంటలు వరకు అరసకేసరి శివాన్ మందిరము ప్రాంగణములో ఏకాదశ రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

భారతదేశం నుంచి తెప్పించిన శ్రేష్ఠమైన పుట్టమన్నుతో పంచ లింగాలను పార్థివ లింగాలుగా తయారు చేసి పూజా కార్యక్రమాలు చేపట్టారు. సుమారు 7 గంటల పాటు జరిగిన పూజలో 50 మందికి పైగా రుత్వికులు, తెలుగు బ్రాహ్మణులు పాల్గొన్నారు. మహిళలు లలితా పారాయణం పఠించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 2014 నుంచి సింగపూర్‌లో పలు కార్యక్రమాలను నిర్వహించామని పేర్కొన్నారు.నిత్యసంధ్యావందనం, లక్ష గాయత్రి హోమం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, మాస శివరాత్రి సందర్భంగా ప్రతినెలా రుద్రాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మహాశివరాత్రి రోజున, అభిషేకం, జాగరణ కార్యక్రమాలు చేపట్టడం తమలో భక్తిభావం మరింత పెరిగిందని అన్నారు.

# తమ ప్రతి అడుగులోనూ అభివృద్ధే - జగన్



అమరావతి, మార్చి 12: ప్రతి అడుగులోనూ అభివృద్ధి అంటే ఇదీ అంటూ ప్రతి ఇంటికీ మంచి చేస్తూ అడుగులు వేయిస్తున్నామని ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు. గతానికి ఇప్పటికీ తేడా గమనించమని కోరారు. విజయవాడ కనకదుర్గ వారధి వద్ద ఇరిగేషన్ రిటైనింగ్ వాల్, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను నేడు సీఎం ప్రారంభోత్సవం చేశారు. అలాగే విజయవాడ కార్పొరేషన్ పరిధిలో పేదలకు ఇచ్చిన పట్టాలకు శాశ్వత హక్కులు కల్పించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.12.3 కోట్లతో రివర్ ఫ్రంట్ పార్క్ అభివృద్ధి చేశామని చెప్పారు.. విజయవాడలో ఇప్పటికే రూ.400 కోట్లతో అంబేద్కర్ పార్క్‌ను ప్రారంభించామని ఆయన తెలిపారు. ఏపీకి ఏమి చేయని ప్రతి పక్షాలు తామే అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నాయని మండిపడ్డారు. రెండు కరకట్ట గోడలు 5 వందల కోట్లతో కట్టామని, ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు నాలుగు మాటలు చెప్పడమే కానీ?దానిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదన్నారు.అది కేవలం మీ బిడ్డ ప్రభుత్వంలోనే జరిగిందని, రివర్ ఫ్రంట్ పార్క్ ఏర్పాటు చేసామన్నారు.

### 31వేల మందికి పైగా హక్కు పట్టాలు

విజయవాడలో వివిధ కాలనీల్లో 31 వేల 866 కు పైగా పట్టాలకు క్రమబద్ధీకరిస్తూ సంపూర్ణ హక్కులు ఆ కుటుంబాలకు ఈ రోజు పట్టాలు ఇవ్వగాలుగుతున్నాం. 239 కోట్లతో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసామన్నారు. అభివృద్ధి ప్రతి అడుగులో చూపిస్తున్నామని చెప్పారు. ఏమి చేసిన వివక్షా లేని అభివృద్ధి?అభివృద్ధి అంటారని ఆయన వ్యాఖ్యానించారు. వాలంటరీ వ్యవస్థ తో మంచి చేసే కార్యక్రమం కేవలం 58 నెలలగా జరుగుతోందని అన్నారు. పార్క్ లకు కృష్ణమ్మ జలవిహార్ పేరు పెడుతున్నామని ఆయన తెలిపారు.

# గడువు పొడిగింపు.. మరో 3 నెలలు ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవచ్చు

న్యూఢిల్లీ, మార్చి 12: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఐఎఆంఎ) ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆధార్ (ంజీటప్త్రజీజీతీ) వివరాలు అప్‌డేట్ చేసకునేందుకు కల్పించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత గడువు మార్చి 14తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. ఇప్పటికే రెండుసార్లు గడువును పెంచిన విషయం తెలిసిందే.

తొలుత 2023 మార్చి15గా ఉన్న గడువును డిసెంబర్ 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను (మూడు నెలలకు మించని) చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.

### ఆధార్ అప్‌డేట్ ఎందుకు..

ఆధార్ ప్రారంభించిన తొలినాళ్లలో తీసుకున్న వారి కార్డుల వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా ఫొటోలు, చిరునామాల మార్పు, తప్పొప్పులతో తిరస్కరణకు గురవుతున్నాయి. దీంతో, వారు అనేక ఇక్కట్లకు గురికావాల్సి వస్తున్నది. దీనిపై విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థకు కూడా పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఆధార్ కార్డుల సవరణతోపాటు అప్‌డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. 2014 కంటే ముందు ఆధార్ పొందిన వారు తమ వివరాలను అప్డేట్ చేసుకోవాలని సూచిస్తూ, ఉత్తర్వులు విడుదల చేసింది. కార్డు నవీకరణ చేసుకునేందుకు జూన్14 వరకు గడువు కూడా విధించింది. చిన్నారులకు కార్డు తీసుకుని ఐదేండ్లు దాటితే వేలిముద్రలు, ఫొటోలను కూడా అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించింది. పదేళ్ల కింద ఆధార్ కార్డు పొందిన వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశిష్ట గుర్తింపు ఉపాధికార సంస్థ(యూఐడీఏఐ) సూచిస్తున్నది.

ప్రధానంగా 2010 -18 వరకు ఆధార్ నమోదు చేసుకున్న కార్డుదారులు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. వివాహానికి ముందు తండ్రి పేరిట ఉన్న మహిళల కార్డులు వివాహానంతరం భర్త పేరు మార్చుకునేందుకు గతంలో వీలు లేకుండే, దీనికి ఆయా స్థానాల్లో కేరాఫ్ గా మాత్రవే కొనసాగిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వాటిని కూడా మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. డబ్బు ఏళ్లు దాటిన వారికి నవీకరణలో మినహాయింపునిచ్చారు. తప్పొప్పులు సవరించుకునే వారు తమ పదో తరగతి, పాన్, ఓటర్ కార్డు, పాస్ పోర్టుల్లో ఏదో ఒకటి జతపర్చాల్సి ఉంటుంది. అందులో చిన్నారులకు వారి తల్లిదండ్రుల చేతి ముద్రలతో ఆధార్ కార్డు జారీ చేశారు. ఎలాంటి రుసుం చెల్లించకుండా ఆన్‌లైన్‌లో స్వతహాగా కూడా అప్డేట్ చేసుకునే అవకాశాన్ని యూఐడీఏఐ కల్పించింది. ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను నిక్షిప్తం చేసేందుకు డాక్యుమెంట్ అప్డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అందులో పేరు, ఇతర వివరాలను రుజువు చేస్తూ తగిన ధ్రువపత్రాలు అప్లోడ్ చేయాలి. అనంతరం చిరునామా నిరూపించే పత్రాన్ని అప్‌లోడ్ చేసి సమర్పించాలి. వెంటనే ఆధార్ అప్డేట్ పూర్తయినట్లు ఫోన్ నంబర్‌కు మేసేజ్ వస్తుంది.

చార్జీలు ఇలా..

ఆధార్ సెంటర్లలో కార్డుల నవీకరణ కోసం ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మీ సేవ కేంద్రాల్లో రుసుం వసూలుపై స్పష్టమైన నిబంధనలు విధించారు. బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం 100, డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌కు 50, ఆధార్ డౌన్ లోడ్, కలర్ ప్రింట్‌కు 30 చెల్లించాలి. అందులో సెంటర్ల నిర్వాహకులు తిరకాసు పెట్టినా, అదనంగా డబ్బులు వసూలు చేసినా, సంబంధిత ఆధార్ సెంటర్ కోడ్ నెంబర్‌తో టోల్ ఫ్రీ 1947 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

# వివిధ రాష్ట్రాల కోసం రూ.లక్ష కోట్ల విలువైన 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం.. శంకుస్థాపన

న్యూఢిల్లీ, మార్చి 12:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు సంబంధించి దాదాపు రూ.1 లక్ష కోట్ల విలువైన 112 జాతీయ రహదారులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. హర్యానాలోని గురుగ్రామ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంతో సాంకేతిక పరిజ్ఞాన మాధ్యమం ద్వారా దేశం నలుమూలల నుంచి లక్షలాదిగా ప్రజలు మమేకమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ- అనేక ప్రధాన కార్యక్రమాలను ఢిల్లీలో నిర్వహించే సంప్రదాయం మారిపోగా, నేడు దేశంలోని ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తుండటాన్ని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆధునిక అనుసంధానం దిశగా దేశం ఇవాళ మరో పెద్ద, కీలక ముందడుగు వేసిందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా మైలురాయి వంటి ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే పరిధిలో 19 కిలోమీటర్ల పొడవైన హర్యానా విభాగాన్ని జాతికి అంకితం చేయడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల ఢిల్లీ-హర్యానాల మధ్య ప్రయాణానుభవం ఇక నిత్యం మెరుగ్గా ఉంటుందన్నారు. అంతేకాకుండా "వేగం పెంచే గేరు మార్పు వాహనాలకే కాకుండా ఈ ప్రాంత ప్రజల దైనందని జీవనానికీ వర్తిస్తుంది" అని చమత్కరించారు.

ప్రాజెక్టుల అమలు వేగంలో మార్పును నొక్కిచెబుతూ- కొత్త సంవత్సరమైన 2024 తొలి మూడు నెలల్లోపే రూ.10 లక్షల కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవం.. జాతికి అంకితం చేయడం లేదా శంకుస్థాపన చేయబడ్డాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా నేడు వివిధ రాష్ట్రాల పరిధిలో రూ.1 లక్ష కోట్లకుపైగా విలువైన 100కుపైగా ప్రాజెక్టులను ప్రారంభించామని పేర్కొన్నారు. వీటిలో దక్షిణ భారతంలోని కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు ఉత్తర భారతంలోని ఉత్తర ప్రదేశ్, హర్యానా రాష్ట్రాలకు సంబంధించిన అభివృద్ధి పనులున్నాయని తెలిపారు. అలాగే తూర్పు భారతంలో బెంగాల్, బీహార్ రాష్ట్రాలతోపాటు పశ్చిమ భారతంలోని మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ప్రధాన ప్రాజెక్టులు కూడా ఉన్నాయని వెల్లడించారు. వీటిలో అమృత్‌సర్-భటిండా-జామ్‌నగర్ కారిడార్‌లో 540 కిలోమీటర్ల మేర పెంపుసహా బెంగుళూరు రింగ్ రోడ్ అభివృద్ధి కూడా అంతర్భాగంగా ఉన్నాయని ప్రధానమంత్రి తెలిపారు.

సమస్యలను అవకాశాలుగా మలచుకోవడంలో మార్పును ప్రముఖంగా ప్రస్తావిస్తూ- తద్వారా మౌలిక సదుపాయాల కల్పన తెచ్చిన పరివర్తనాత్మక ప్రభావాన్ని నేడు ప్రత్యక్షంగా చూస్తున్నామని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవడంలోగల ప్రాముఖ్యాన్ని నొక్కిచెబుతూ, ఇది తమ పాలన విశిష్టతలలో కీలకమైదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణాన్ని ప్రధాని మోదీ ఉదాహరించారు. ఆటంకాలను అభివృద్ధికి బాటలుగా మార్చుకోవడం తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. ఇప్పుడు ఎక్స్‌ప్రెస్ వే నిర్మితమైన ప్రదేశం ఒకనాడు ప్రమాదకరమైనదిగా పరిగణించబడిందని గుర్తుచేశారు. చీకటి పడితే ప్రజలు ఇటువైపు రావడానికి కూడా భయపడేవారని చెప్పారు. అయితే, ఇవాళ ఇది జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్) వేగంగా అభివృద్ధి చెందడానికి దోహదం చేసే కీలక సంస్థలకు కేంద్రబిందువుగా మారుతుందని పేర్కొన్నారు.

ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ నిర్మించిన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే వ్యూహాత్మక ప్రాముఖ్యాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. ఇలాంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో అనుసంధానం మెరుగుపడి, ఆర్థిక కార్యకలాపాల వేగం పెరుగుతుందని చెప్పారు. దీంతోపాటు 'ఎన్‌సిఆర్' మరింత మెరుగ్గా ఏకీకృతం కావడానికి ఇవి దోహదం చేస్తాయన్నారు. సకాలంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పూర్తిపై హర్యానా ప్రభుత్వం... ముఖ్యంగా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కృషిని ప్రధాని మోదీ ప్రశంసించారు. వికసిత భారత్... వికసిత హర్యానాలకు కీలకమైన రాష్ట్రస్థాయి మౌలిక సదుపాయాల ఆధునికీకరణలో ఆయన అంకితభావాన్ని ప్రశంసించారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనపై తమ ప్రభుత్వ సమగ్ర దృక్పథాన్ని ప్రధాని పునరుద్ఘాటించారు. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే పరిధిలో మిగిలిన భాగంతోపాటు పరిసర ఎక్స్‌ప్రెస్ వేలు, ఢిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్ వే తదితర ప్రధాన ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేయాలని ఆయన నిర్దేశించారు. కాగా, ఈ ప్రాంతంలో వాహన రాకపోకల రద్దీతోపాటు కాలుష్యం తగ్గింపు లక్ష్యంగా ఈ ప్రాజెక్టులతోపాటు మెట్రో లైన్ల విస్తరణ, అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణం సాగుతుండటం గమనార్హం. ఈ మేరకు "ప్రస్తుత 21వ శతాబ్దపు భారత్ దూరదృష్టితో... భారీ సంకల్పాలతో ముందడుగు వేస్తున్న దేశం" అని ప్రధాని అభివర్ణించారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి-పేదరిక నిర్మూలన మధ్యగల సంబంధాన్ని కూడా ప్రధానమంత్రి విడమరచి చెప్పారు. ఆ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రోడ్లు-డిజిటల్ అనుసంధానం గ్రామీణులకు కొత్త అవకాశాలను ఎలా సృష్టిస్తున్నదీ వివరించారు. డిజిటల్ మౌలిక సదుపాయాలతో ఆరోగ్య సంరక్షణ, విద్య తదితర రంగాల్లో అవసరమైన సేవలు గ్రామీణ భారతానికి అందివచ్చాయని, వాటితోపాటు కొత్త అవకాశాలు కూడా పుట్టుకొచ్చాయని తెలిపారు. "ఇటువంటి కార్యక్రమాలే గడచిన పదేళ్లలో 25 కోట్ల మంది భారతీయులను పేదరిక విముక్తులను చేయడంలో తోడ్పడ్డాయి. తద్వారా భారత్ ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో "దేశంలో వేగంగా సాగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులు త్వరలోనే ప్రపంచంలో భారతదేశాన్ని 3వ అతిపెద్ద ఆర్థికశక్తిగా మార్చగలవు" అని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగిరపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు యువతకు అనేక ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని ఆయన నొక్కి చెప్పారు.

ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం స్తంభించిన అనేక ప్రాజెక్టులు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పూర్తికావడాన్ని ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ మేరకు తూర్పు పరిసర ఎక్స్‌ప్రెస్ వే (2008లో ప్రకటించగా 2018లో పూర్తి) పదేళ్లు, ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే కూడా 20 ఏళ్లుగా స్తంభించినట్లు గుర్తుచేశారు. "ఇవాళ మా ప్రభుత్వం ఏ ప్రాజెక్టుకైనా పునాది రాయి వేయడం ఎంత ముఖ్యమో... నిర్దేశిత గడువులో దాన్ని పూర్తిచేయడానికి అంతే ప్రాధాన్యం ఇస్తోంది. అంతే తప్ప దగ్గరలో ఎన్నికలున్నాయేమోననే ధ్యాస మాకుండదు" అన్నారు. అలాగే గ్రామాల్లో లక్షల కిలోమీటర్ల మేర ఆప్టిక్ ఫైబర్ లైన్లు, చిన్న నగరాల్లో విమానాశ్రయాల నిర్మాణం, గ్రామీణ రహదారులు వంటి ప్రాజెక్టులు ఎన్నికల వేళతో సంబంధం లేకుండా పూర్తయ్యాయని గుర్తుచేశారు.

ప్రధానమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ- "లోగడ ఆలస్యం ఒక జాడ్యం. కానీ, నేడు ఆచరణ అవశ్యం.. అభివృద్ధి నిత్యసత్యం" అని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 9 వేల కిలోమీటర్ల హైస్పీడ్ కారిడార్ రూపకల్పనపై దృష్టి సారించామని, ఇందులో ఇప్పటికే 4 వేల కిలోమీటర్లు పూర్తయిందని చెప్పారు. అలాగే 2014లో 5 నగరాలకు పరిమితమైన మెట్రో నేడు 21 నగరాలకు విస్తరించిందని చెప్పారు. చివరగా- "ఇదంతా అభివృద్ధే లక్ష్యంగా సాగుతోంది. సదుద్దేశాలుంటే ఇలాంటి సత్ఫలితాలు సాధ్యం. కాబట్టి, రాబోయే ఐదేళ్లలో ప్రగతి వేగం అనేక రెట్లు ఇనుమడిస్తుంది" అంటూ ప్రధానమంత్రి తన ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ, ముఖ్యమంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర మంత్రులు శ్రీ నితిన్ గడ్కరీ, శ్రీ రావు ఇంద్రజిత్ సింగ్, శ్రీ క్రిషన్ పాల్, హర్యానా ఉప ముఖ్యమంత్రి శ్రీ దుష్యంత్ చౌతాలా తదితరులు పాల్గొన్నారు. జాతీయ రహదారి నం.48 పరిధిలో ఢిల్లీ-గురుగ్రామ్ మధ్య వాహన రాకపోకల రద్దీ తగ్గింపు లక్ష్యంగా చేపట్టిన మైలురాయి ప్రాజెక్టు ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేలో హర్యానా విభాగాన్ని ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ విభాగం 8 వరుసల రహదారి కాగా, 19 కిలోమీటర్ల హర్యానా విభాగాన్ని రూ.4,100 కోట్లతో నిర్మించారు. ఇందులో ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి రైల్-ఓవర్-బ్రిడ్జ (ఆర్‌ఒబి) వరకుగల 10.2 కిలోమీటర్ల ప్యాకేజీ, బసాయ్ 'ఆర్‌ఒబి' నుంచి ఖేర్కి దౌలా వరకు 8.7 కిలోమీటర్ల రెండో ప్యాకేజీ అంతర్భగంగా ఉన్నాయి.

# మహిళా సాధికారతకు జీహెచ్ఎంసీ నిదర్శనం

## -అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, మార్చి 12: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, గీతా మాధురి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు. మహిళలకు సాటి మహిళలేనని, ఒకరికొకరు సపోర్టు చేసినప్పుడు మహిళా అభ్యున్నతి సాకారమవుతుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు మగవారికంటే ముందంజలో ఉన్నారని తెలిపారు. మహిళా సాధికారతకు జీహెచ్ఎంసీ నిదర్శనమన్నారు. సావిత్రిబాయి పూలే, ఫాతిమా, ఇందిరాగాంధీ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు చైతన్యవంతం కావాలని పేర్కొన్నారు. మహిళలు మగవారితో సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి పేర్కొన్నారు.

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ గీతా మాధురి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. అంతకు ముందు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. 15మంది శానిటేషన్ కార్మికులను సన్మానించారు. ఆ తర్వాత శానిటేషన్



కార్మికులతో కలిసి మేయర్ సహా పంక్తి భోజనం చేశారు. ఈ సహపంక్తి భోజనంలో డిప్యూటీ మేయర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, అడిషనల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి

## -బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన

హైదరాబాద్ మార్చ్ 12 (ఎక్స ప్రెస్ న్యూస్ ):తెలంగాణ రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలిపోతుండటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేన్స్ కంపెనీ గుజరాత్‌కు తరలిపోతున్నట్టు వార్తలు వస్తున్నాయని, ఆ కంపెనీ పెట్టుబడులను ఇక్కడే కొనసాగించేలా రాష్ట్రం ఒప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ (టీ) హ్యాండిల్‌లో ఒక పోస్టు పెట్టారు. కేన్స్ కంపెనీ గుజరాత్‌కు తరలిపోతున్నట్టు ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్త క్లిప్పింగ్ ఆయన షేర్ చేశారు.రాష్ట్రం నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి. రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు మేం చేసిన కృషి నిష్ఫలం అవుతున్నది. కేన్స్ కంపెనీ గుజరాత్‌కు వెళ్లిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎంతో ప్రయత్నించి కేన్స్ కర్ణాటక నుంచి తెలంగాణకు వచ్చేలా కన్విన్స్ చేశాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ఆ కంపెనీని ఒప్పించాం. ఫాక్స్‌కాన్ దగ్గరలో ల్యాండ్ కావాలంటే 10 రోజుల్లోనే భూమి కేటాయించాం. కేన్స్ కంపెనీ వస్తే సెమీకండక్టర్ రంగంలో ఎంతో పురోగతి ఉంటుంది. పెట్టుబడులు ఇక్కడే కొనసాగించేలా కేన్స్ కంపెనీని రాష్ట్రం ఒప్పించాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# 9-18 సంవత్సరాల విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే లక్ష్యంతో 'కీర్తి' కార్యక్రమం ప్రారంభం




న్యూఢిల్లీ, మార్చి 12:భారత దేశం 2036 నాటికి టాప్-10 క్రీడాదేశంగా, 2047 నాటికి టాప్-5 దేశంగా అవతరించడంలో 'ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్' (కీర్తి) కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర యువజన వ్యవహారాలు ఉ క్రీడల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ చెప్పారు. మంగళవారం, చండీగఢ్‌లోని సెక్టార్ 7 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 'కీర్తి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 9-18 సంవత్సరాల మధ్య వయస్సున్న పాఠశాల విద్యార్థుల కోసం ప్రారంభించిన ఈ కార్యక్రమానికి రెండు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయి. 1. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రతిభను వెలికితీయడం, 2. మత్తు పదార్థాలు, సెల్‌ఫోన్ల వంటి వ్యసనాలను అరికట్టడానికి క్రీడలను సాధనంగా ఉపయోగించడం. దేశంలో క్రీడల సంస్కృతిని నిర్మించడం, ఒలింపిక్స్ ఉ ఆసియా క్రీడలు వంటి ప్రపంచ స్థాయి పోటీల్లో భారతదేశానికి పతకాలు సాధించగల ప్రతిభను సృష్టించడం కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్ష 'కీర్తి' కార్యక్రమం అని శ్రీ ఠాకూర్ ఉద్ఘాటించారు.

'కీర్తి' కార్యక్రమం దేశంలోని 50 కేంద్రాల్లో ఘనంగా ప్రారంభమైంది. మొదటి దశలో అథ్లెటిక్స్, బాక్సింగ్, రెజ్లింగ్, హాకీ, ఫుట్‌బాల్ సహా 10 క్రీడల్లో 50 వేల మంది దరఖాస్తుదార్లను వడపోశారు. 'నోటిఫైడ్ టాలెంట్ అసెస్‌మెంట్ సెంటర్'ల ద్వారా ప్రతిభను గుర్తించేందుకు దేశవ్యాప్తంగా ఏడాదిలో 20 లక్షల మూల్యాంకనాలు నిర్వహించాలన్నది 'కీర్తి' లక్ష్యం.''ఈ స్థాయి శిక్షణ కార్యక్రమం భారతదేశంలో మొదటిది. మన దేశం 2036 నాటికి ప్రపంచంలోని టాప్ 10 క్రీడా దేశంగా, 2047 నాటికి టాప్ 5 దేశాల్లో ఒకటిగా ఎదగాలనుకుంటున్న తరుణంలో ఈ కార్యక్రమం జీవం పోసుకుంది" అని శ్రీ ఠాకూర్ అన్నారు.

యువత దేశ నిర్మాతలు అని చెప్పిన శ్రీ ఠాకూర్, క్రీడల్లో ఫలితాలను సాధించాలంటే చిన్న వయస్సు నుంచే సాధన ప్రారంభించాలన్నారు. ఒక అథ్లెట్‌కు ఒలింపిక్ పతకాన్ని గెలవడానికి కనీసం 10 సంవత్సరాల సన్నద్ధత అవసరమని చెబుతూ, "దేశంలోని ప్రతి మూలను చేరుకోవాలని, క్రీడల్లో రాణించడానికి ఏం చేయాలో తెలీని ప్రతి చిన్నారితో అనుసంధానం కావాలని 'కీర్తి' కోరుకుంటోంది. ఆట ఆడే ప్రతి ఒక్కరు పతకం గెలవలేరని మాకు తెలుసు. కానీ, యువతను మత్తు పదార్థాలు డ్రగ్స్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు క్రీడలను ఉపయోగించాలని కోరుకుంటున్నాం. ప్రతి చిన్నారి మైభారత్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలి. మేం వారి వద్దకు వెళ్లి 'కీర్తి' ద్వారా అవకాశం కల్పిస్తాం" అని శ్రీ ఠాకూర్ చెప్పారు. సమాచార సాంకేతికత ఆధారం గా, పారదర్శక పద్ధతిలో 'కీర్తి' కోసం ఎంపిక జరుగుతుంది. ఔత్సాహిక క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని అంచనా వేయడానికి కృత్రిమ మేథ ఆధారంగా డేటా అనలిటిక్స్‌ను ఉపయోగిస్తారు. ఈ స్థాయి నైపుణ్యాన్వేషణ వ్యవస్థకు జాతీయ క్రీడా సమాఖ్యలు, రాష్ట్ర ప్రభుత్వాల వ్యూహాత్మక సహకారం అవసరమని శ్రీ ఠాకూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మౌలిక సదుపాయాల కోసం రూ.3000 కోట్లు ఖర్చు చేసిందని, దేశవ్యాప్తంగా 1000కి పైగా ఖేలో ఇండియా కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు.

చండీగఢ్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కిరణ్ ఖేర్, చండీగఢ్ రాష్ట్ర అధికారులు, ప్రముఖ క్రీడాకారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .'కీర్తి' కార్యక్రమాన్ని శ్రీమతి ఖేర్ ప్రశంసించారు. కపిల్ దేవ్, యువరాజ్ సింగ్, అభినవ్ బింద్రా వంటి ప్రముఖ క్రీడాకారులను చండీగఢ్ అందించిందని, ఈ పథకం ఆటగాళ్లకు అతి పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు.

"తమ బిడ్డ జీవితంలో ఏదైనా సాధించాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారు. కానీ, చాలాసార్లు కలలు-వాస్తవాలు వేర్వేరుగా ఉంటాయి. కనీసం క్రీడల్లోనైనా ఆ అంతరాన్ని తగ్గించడానికి 'కీర్తి' సాయం చేస్తుంది. ఆడాలని, క్రీడల్లో రాణించాలని కోరుకునే ప్రతి బిడ్డకు ఇప్పుడు ఒక మార్గం ఉంది" అని శ్రీమతి ఖేర్ చెప్పారు.చండీగఢ్‌లోని సెక్టార్ 7 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎంపిక ప్రక్రియ కోసం చాలా మంది బాలబాలికలు తరలివచ్చారు.

ఆసియా క్రీడలు, గత సంవత్సరం బుడాపెస్ట్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ మీట్‌లో నీరజ్ చోప్రాకు గట్టి పోటీ ఇచ్చిన జెనాను శ్రీ ఠాకూర్ సన్మానించారు. 2030లో యూత్ ఒలింపిక్స్, 2036లో సమ్మర్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలనుకుంటున్న భారతదేశ ఉద్దేశాన్ని శ్రీ ఠాకూర్ మరోసారి వెల్లడించారు.

''మనం ప్రపంచ శక్తిగా మారాలంటే క్రీడాశక్తిని ప్రదర్శించాలి, ఉపయోగించుకోవాలి. సంగీతం, చలనచిత్రాలు, క్రీడలు వంటివాటిలో మనం సమర్థులం. నైపుణ్యాన్ని మరింత సానబెట్టడంలో 'కీర్తి' సాయపడుతుంది. ప్రభుత్వం వైపు నుంచి అన్ని సహాయసహకారాలను అందించవలసి ఉంటుంది, అది ప్రధానం" అని కేంద్ర మంత్రి చెప్పారు.

కేంద్ర యువజన వ్యవహారాలు ఉ క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రాధాన్యత పథకాల్లో 'ఖేలో ఇండియా మిషన్' ఒకటి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆలోచనల్లోంచి ఈ కార్యక్రమం ఉద్భవించింది. 'ఖేలో ఇండియా మిషన్' దేశంలో క్రీడల సంస్కృతిని పెంచడం, క్రీడా నైపుణ్యాన్ని సాధించడం ఈ కార్యక్రమం లక్ష్యం. 'ఖేలో ఇండియా మిషన్'లోని "క్రీడల పోటీలు ఉ నైపుణ్యాభివృద్ధి" విభాగం కింద, దేశంలోని క్రీడల వ్యవస్థను అభివృద్ధి చేయడానికి, అట్టడుగు స్థాయి ఉ ఉన్నత స్థాయి అథ్లెట్ల గుర్తింపునకు, ప్రతిభను పెంచడానికి "టాలెంట్ ఐడెంటిఫికేషన్ అండ్ డెవలప్‌మెంట్" పని చేస్తుంది.

# ఎన్నికల్లో తప్పుడు సమాచారానికి చెక్..

## -కేంద్ర ఎన్నికల సంఘంతో జట్టు కట్టిన గూగుల్

## -ఏఐని వినియోగించి రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయం

హైదరాబాద్ మార్చ్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు కొన్ని చర్యలు చేపట్టింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా చూడడంతో పాటు ఏఐని వినియోగించి రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయించింది. ఎన్నికల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంటటరుగా పేరు ఎలా నమోదు చేసుకోవాలి, ఎలా ఓటు వేయాలి, వంటి సమాచారాన్ని సులువుగా తెలుసు కోవడం కోసం ఈసీతో జట్టు కట్టినట్లు గూగుల్ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ సమాచారం లభిస్తుందని పేర్కొంది. ఏఐని వినియోగించి రూపొందించే కంటెంట్‌ను గుర్తించడం సులభతరం చేసినట్లు గూగుల్ తెలిపింది. డీప్ ఫేక్, మార్ఫింగ్ చేసిన మీడియాను కట్టడి చేసినట్లు, యూట్యూబ్ లోని ఏఐ ఫీచర్లతో క్రియేట్ చేసిన కంటెంట్‌కు ఇప్పటికే లేబుల్ వేయడం ప్రారంభించామని వెల్లడించింది. గూగుల్‌కు చెందిన ఏఐ జెమినిపై విమర్శల నేపథ్యంలో గూగుల్ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గూగుల్ ఆంక్షలు విధించింది. యూట్యూబ్, గూగుల్ సెర్చ్‌లో ఎన్నికలకు సంబంధించిన వార్తలు, సమాచారం కూడా అధీకృత వేదికల నుంచే డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే తప్పుడు సమాచారం, హింసను ప్రేరేపించేవి, విద్వేష వ్యాఖ్యల విషయంలో విధానాలు రూపొందించినట్లు పేర్కొంది. పాలసీకి వ్యతిరేకంగా ఉన్న కంటెంట్‌ను తొలగించేందుకు గానూ మనుషులతో పాటు మెషిన్ లెర్నింగ్‌ను కూడా వినియోగించనున్నట్లు తెలిపింది. ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల మీద కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది.




# కరీంనగర్ పోరాటాల పురిటిగడ్డ..




కరీంనగర్, మార్చి 12:ముఖ్య మంత్రిని ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది.. నీళ్లెందుకు మాయమె తున్నయ్ అంటే.. ఆయన నేను పండవొట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంట.. పెండ మోకానికి రాసు కుంట.. చీరుత.. సంపుత.. మానవ బాంబునైత.. మట్టిబాంబు నైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహన మా..? అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండి పడ్డారు. కరీంనగర్ కదనభేరిలో బీఆర్ ఎస్ అధినేత పాల్గొన్నారు. 'తెలం గాణ ఆశలు అడియాసలై దిక్కుతోచని స్థితిలో, భయంకరమైన కరువు కాటల తో కరెంటు కోతలతో.. ఆత్మహత్య లకు, వలసలకు ఆలవాల మైన తెలం గాణ.. ఇగ ఎక్కడైతది తెలంగాణ.. దశ దిశ లేకుండా అన్న మో రామ చంద్ర అని అలమటిం చాం. ఆ రోజు ఎవరికీ విశ్వాసం లేదు. తెల ంగాణ అనే మాటనే అసెంబ్లీలో మాట్లాడవద్ద నే ఆంక్షలు' ఉండేవని గుర్తు చేశారు.

### కరీంనగర్ పోరాటాల పురిటిగడ్డ..

'ఆ రోజు నాకున్న పదవులన్నీ విసిరివాళ్ల మోఖానపడేసి తెలంగాణ కచ్చితంగా నిలబడాలి.. కలబడాలి.. సొంత రాష్ట్రం కావాలి.. సొంత రాష్ట్రమైతే తప్ప దిక్కులేదని.. ఒక్కడిగా.. సైన్యంగా.. పిడికెడు మందితో జై తెలంగాణ అని బయలుదేరినం. హైదరాబాద్‌లో చర్చోపచర్చలు. ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రజాగర్జన కావాలి. బ్రహ్మాండమైన చైతన్యవంతులైన ప్రజలున్న జిల్లా కరీంనగర్ జిల్లా. ఇది పోరాటాల గడ్డ. ఇక్కడి నుంచే ప్రారంభించాలని చెప్పి ఇదే ఎస్సారార్ కళాశాల మైదానం లో.. ఇదే రాత్రి సమయంలో మే 17న 48 డిగ్రీల ఎండ. అయినా తెలంగాణ ఉద్యమం కోసం ఊపిరిలూదాలని వస్తే ఆ నాడు వస్తే తెలంగాణ జెండాను ఆకాశమంత ఎత్తు ఎత్తిన గడ్డ ఈ గడ్డ. ఈ కరీంనగర్ గడ్డ మట్టినే బొట్టుగా పెట్టుకొని.. పిడికిలెత్తి కార్యాచరణ చెప్పి ఉద్యమం కోసం బయలుదేరిన. ఆ తర్వాత కథంతా మీకు తెలుసు. ముందుండి మీరే నన్ను నడిపించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఎటువంటి పార్టీ. మాతోని నువ్వు గెలిచినవ్ కేసీఆర్.. నీ లెక్కేది.. బిషాద్ ఏంది అని మాట్లాడితే ఆ నాడు కేంద్రమంత్రి పదవి, ఎంపీ పదవి నేలకేసి కొట్టి రార నా కొడకా కరీంనగర్‌కు అని మళ్లీ ఇక్కడికి వచ్చిన. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో.. ఎన్ని మాయోపాయాలు చేశారో.. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని గింగిరాలు కొట్టిందే నాకంటే మీకే తెలుసు. బ్రహ్మాండంగా మరోసారి ఇది పదునైన కరీంనగర్ గడ్డ బిడ్డ.. తెలంగాణ అడ్డ అనే పద్ధతిలో 2.50లక్షల మెజారిటీతో నన్ను గెలిపించి మరోసారి తెలంగాణ చైతన్యాన్ని చాటింది ఈ గడ్డ' అన్నారు.

### రైతుబంధు అంటే చెప్పుతో కొడతం అంటున్నరు..

'పరిణామాలు జరుగుతుంటయ్. మనం తెలంగాణ సాధించినం. మంచి చేసినం. కొన్ని సందర్భాల్లో అత్యాశకో.. దురాశకో.. మరోరకంగా ప్రజలు మోసపోతరు. మొన్న కూడా మోసపోయి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఈ రోజు వందరోజుల్లోనే ఏం జరిగిందో ప్రజలు మీందరికీ తెలుసు. ఏం మాట్లాడుతున్నరంటే.. మేం ఎక్కువ ఇస్తం. ఆరు చందమామలు పెడుతం.. ఏడు సూర్యులు పెడుతం అని మాట్లాడిండ్రు. రైతుబంధు రూ.15వేలు వేస్తం.. కల్యాణలక్ష్మికి తులం బంగారం కలిపిస్తం అన్నరు. ఇవాళ నోటికి మొక్కాలి. 420 హామీలు ఇచ్చి బయలుదేరారు. ఇవాళ ఏం మాట్లాడుతున్నరు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతం అని ఓ మంత్రి మాట్లాడుతున్నడు. నేను చెప్పిన బిడ్డా.. రైతుల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్. వాళ్లు అదే పనికి ఎత్తుకుంటే మీ గతి అని చెప్పిన. రైతుల చెప్పులు బందబస్తుగా ఉండయా..? మంత్రిగా ఉన్న వ్యక్తి రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతం అంటున్నడు. ఇంకెవడో సన్నాసి ఇంకోటి అంటడు' మండిపడ్డారు.

### ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా..

'ముఖ్యమంత్రిని ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది.. నీళ్లెందుకు మాయమైతున్నయ్ అంటే.. ఆయన నేను పండవెట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంట.. పెండ మోకానికి రాసుకుంట.. చీరుత.. సంపుత.. మానవ బాంబునైత.. మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా..? ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషనా? పద్ధతా? తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి ఇదో గౌరవమా? దయచేసి ప్రజలు ఆలోచించాలి.

కరీంనగర్ గడ్డ నుంచి యావత్ తెలంగాణ ప్రజానీకానికి నేను పిలుపునిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మానవబాంబు అయితమని మాట్లాడవచ్చునా ? మాకు మాట్లాడరాదా? తింటాలంటే తిట్లు తక్కువ ఉన్నయా? ఇవాళ గియాళకు మొదలుపెడితే రేపు గియాళ వరకు మాట్లాడొచ్చు. నేను మాట్లాడినా.. ఉద్యమంలో మాట్లాడాను. తెలంగాణను వ్యతిరేకించినోళ్లను దద్దమ్మలు, సన్నాసులు అన్నాను. సమైక్యవాదం.. సమగ్ర అభివృద్ధి అంటే.. సన్నాసున్నాలారా ఏదిరా అని మాట్లాడిన. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పదేళ్లలో ఒక్కరోజు, సందర్భంలో దురుసుమాటలు విన్నరా? నేను చెప్పే మాటలపై ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం. బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం' అన్నారు.

# పైనంపల్లిలో ప్రభుత్వభూమి ఆక్రమణపై సర్వే..



ఖమ్మం, మార్చి 12:(నేటినిజం ప్రతినిధి): నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో శ్మశాన వాటిక స్థలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఓ వ్యక్తి అక్రమించాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన ఆక్రమిత భూమిపై విచారణ జరపాలని రెవి న్యూ అధికాంలను ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రెవిన్యూ అధికారు లు పైనంపల్లి వెళ్లి శ్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేశారు. దీనిపై త్వరలోనే నివేదిక ఇస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో యడవల్లి సైదులు, యడవల్లి నాగరాజు, కుక్కల సామేలు, రెడ్డిమళ్ళ వెంకటరెడ్డి, కోమర దుర్గాప్రసాద్, షేక్ సైదులు, చింతా వాసు, ఆవుల వెంకయ్య, యడవల్లి తిరుపయ్య, చల్లగుండ్ల వీరయ్య, పరిటాల నాగరాజు, కొత్త భద్రయ్య, లిక్కి భిక్షం, కోండ వెంకటేశ్వర్లు, కారంగుల సత్యం, దాసరి సురేష్, కోల్లపూడి సత్యం, భీమాల నాగులు, తదితరులున్నారు.

# ఒక్కొక్కరిగా ప్రత్యక్ష ఎన్నికలకు దూరమవుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్లు

న్యూఢిల్లీ మార్చ్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఒక్కొక్కరిగా ప్రత్యక్ష ఎన్నికలకు దూరమవుతున్నారు. ఇప్పటికే పార్టీ అధినేత మల్లికార్జునఖర్గే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయొద్దని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఆయన దారిలోనే మాజీ ముఖ్యమంత్రులు, పార్టీ సీనియర్లు దిగ్విజయ్ సింగ్, అశోక్ గెహ్లాట్, హరీశ్ రావత్, కమల్‌నాథ్, రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ కూడా పయనిస్తున్నారు. సోమవారం జరిగిన పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (అఇఅ) రెండో మీటింగ్‌లో 62 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులపై చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. ఇందులో గుజరాత్‌లో 14 సీట్లు, రాజస్థాన్ 13, మధ్యప్రదేశ్ 16, అస్సాం 14, ఉత్తరాఖండ్‌లో 5 స్థానాల చొప్పున ఉన్నాయి. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలను పరిగణనలోకి తీసుకోనట్లు సమాచారం. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ స్థానంలో తన కుమారుడు వైభవ్ గెహ్లాట్‌ను జాలోర్ స్థానం నుంచి పోటీకి సీఈసీ ఓకే చెప్పినట్లు తెలుస్తున్నది. అదేవిధంగా గెహ్లాట్ సొంత సీటైన జోధ్‌పూర్‌పై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇక మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు, ఛింద్వారా ఎంపీ నకుల్ నాథ్ తిరిగి అదే స్థానం నుంచి పోటీచేయనున్నారు. కాగా, అనారోగ్య కారణాలతో ఉత్తరాఖండ్ సీఎం హరీశ్ రావత్ లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉంటానని ఇప్పటికే ప్రకటించారు. తనకు బదులుగా కుమారుడు వీరేందర్ రావత్‌కు హరిద్వార్ టికెట్ కేటాయించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. రాజస్థాన్ మాజీ ఉపముఖ్య మంత్రి సచిన్ పైలట్ కూడా సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి విముఖంగా ఉన్నారు. రాష్ట్రంలోని నాలుగు స్థానాల్లో పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అదేవిధంగా తాను ఇన్‌చార్జిగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో విస్తృతంగా పర్యటించడానికి అవకాశం ఉంటుందని ఆయన ఇప్పటికే ప్రకటించారు.

# సీఎం జగన్ బలం, బలగం రాష్ట్ర ప్రజలే.. ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం, మార్చి 13 : సిఎం వైఎస్ జగన్ బలం, బలగం ఈ రాష్ట్ర ప్రజలేనన్న వాస్తవం విపక్షాలకు ఇప్పటికే అర్థమై ఉంటుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళంలోని వైసిపీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసారు.

ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ స్వార్ధరాజకీయాల కోసం పొత్తులు పెట్టుకున్న విపక్షాలు ఇప్పటికీ ఎక్కడ ఎవరిని పోటీకి దింపాలో కూడా తేల్చుకోలేకపోతుండడం వారి బలహీనతకు సంకేతంగా తెలుస్తోందన్నారు. గత ఐదేళ్లలో ఈ రాష్ట్ర ప్రజలకు కుటుంబాలవారీగా ఎవరికి ఎంత సంక్షేమం అందిందో సీఎం జగన్ లేఖలతో స్పష్టం చేస్తున్నారని, అలా చెప్పగలిగే ధైర్యం, దమ్మూ ఈ రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు పాలించిన చంద్రబాబుకు ఉందా అని సవాల్ చేశారు. కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై కక్షతో, ఎలాగైనా అధికారంలోకి రావాలనే దాహంతో చంద్రబాబు బీజేపీతో పొత్తుకు కాళ్లావేళ్లాపడ్డారన్నారు.

ఈ కార్యక్రమాల్లో యువనేత ధర్మాన రామమనోహర్ నాయుడు, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, శ్రీకాకుళం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎంవీ పద్మావతి, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, గొండు రఘురాం, చల్లా అలివేలుమంగ, అందవరపు ప్రసాద్, అందవరపు రమేష్, సాదు వైకుంఠం, రఫీ, పీసా గోపి, పి సుగుణ రెడ్డి, పొన్నాడ రుషి, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, సిజ్జు, మార్పు పృథ్వి, గంగు శారద, నల్లి ఆశా దీపిక, గుంట జ్యోతి, రత్నాల నరసింహమూర్తి, మహమ్మద్ బేగ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ చరిత్రలో తొలిసారి 9,000 మందికి ఇంటి స్థలాలు పంపిణీ



తిరుపతి, మార్చి 12:తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) చరిత్రలో తొలిసారిగా 9వేల మందికిపైగా ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఇళ్ల పట్టాల పంపిణీ జరిగింది. రెండు విడతలుగా 5వేల మంది ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసిన టీటీడీ ఇవాళ 4వేల మంది విశ్రాంత ఉద్యోగులకు పంపిణీ చేసింది. తిరుపతి మహతి ఆడిటోరియంలో మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, కార్యనిర్వాహణాధికారి ఎ.వి. ధర్మారెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కరుణాకర రెడ్డి మాట్లాడుతూ.. 16ఏళ్ల క్రితం తాను టీటీడీ ఛైర్మన్ గా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి ఆదేశాలతో టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తన పదవీకాలం ముగిసిన తర్వాత వచ్చిన అడ్డంకుల కారణంగా ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు నిలిచిపోయిందని, ఆ బాధ ఇప్పటికీ తన మెదడును తొలుస్తోందని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రెండోసారి తనకు టీటీడీ ఛైర్మన్ గా అవకాశం రాగా సర్వీసులో ఉన్న ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని సంకల్పం చేసుకున్నానన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే అంగీకరించారని చెప్పారు.

ఇంకా మిగిలిపోయిన ఉద్యోగులు, పెన్షనర్లకు అందరికీ తప్పకుండా ఇంటి స్థలాలు కేటాయిస్తామని తెలియజేశారు. అదేవిధంగా టీటీడీలోని కార్పొరేషన్, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులందరికీ రు.5 వేల నుండి రూ.20 వేల వరకు వేతనాలు పెంచినట్లు తెలియజేశారు.

ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఇదివరకు వడమాలపేట వద్ద రెండు విడతల్లో కలిపి 432 ఎకరాల్లో 5,221 మంది ఉద్యోగులకు ఇంటి స్థలాలకు సంబంధించి లేఅవుట్, ప్లాట్ నంబర్లు వేసి, డిప్ తీసి ప్రొసీడింగ్స్ అందించామన్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ భూమి కొనుగోలు, లేఅవుట్ అభివృద్ధి పనుల కోసం రూ.150 కోట్లు వెచ్చించామని వెల్లడించారు. అదేవిధంగా ఏర్పేడు మండలం పల్లం గ్రామం వద్ద 400 ఎకరాలు ప్రభుత్వం నుండి కొనుగోలు చేసేందుకు రూ.90 కోట్లు వెచ్చించామని, 320 ఎకరాలను ఇప్పటికే జిల్లా అధికారులు టీటీడీకి స్వాధీనం చేశారని చెప్పారు. స్వాధీనం చేసుకున్న స్థలంలో ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయిస్తూ ప్రస్తుతం ప్రొసీడింగ్స్ ఇస్తున్నామని, వెంటనే ప్లాట్ నంబర్లు వేసి, డిప్ తీసి ఉద్యోగులకు కేటాయిస్తామని వివరించారు. ఇక్కడ 723 మంది ఉద్యోగులకు, 3,277 మంది పెన్షనర్లకు కలిపి 4,000 మందికి ఇంటి స్థలాల కేటాయిస్తున్నామని తెలియజేశారు.

2015వ సంవత్సరం వరకు చేరిన రెగ్యులర్ ఉద్యోగుల్లో 800 మంది, పెన్షనర్లు 1,780 మంది ఇంకా మిగిలారని చెప్పారు. పల్లం వద్ద ప్రస్తుతం 100 ఎకరాలు మిగులుగా ఉందని, మరో 200 ఎకరాలు ప్రభుత్వం నుండి కొనుగోలు చేసి మిగిలిన 2,580 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని తెలియజేశారు. ఉద్యోగుల ఇంటి స్థలాల కోసం ఇప్పటివరకు దాదాపు రూ.240 కోట్లు టీటీడీ ఖర్చు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత, ఇతర అధికారులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 2000 బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆర్థిక సహాయం



ఖమ్మం, మార్చి 12:(నేటినిజం ప్రతినిధి): 2000 బ్యాచ్ కి చెందిన భూక్య లోక్‌చంద్ ఈ ఏడాది ఫిబ్రవరి 4న అనారోగ్యంతో మరణించాడు. తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు, పోలీస్ అధికారులు మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలబడి తమవంతు సహాయంగా 2,27,000 రూపాయల చెక్ ను మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులు మీదగా లోక్‌చంద్ సతీమణి జ్యోతికి చెక్కును అందజేశారు.

# మారుతి వ్యాగన్‌ఆర్ ఫస్ట్.. టాటా పంచ్ నెక్స్ట్.. టాప్-10 కార్ల సేల్స్ డిటైల్స్ ..!

న్యూఢిల్లీ, మార్చి 12: దేశీయ ఆటోమొబైల్ రంగంలో రోజురోజుకు కార్ల విక్రయాలు పెరుగుతున్నాయి. 2023 ఫిబ్రవరితో పోలిస్తే గత నెలలో 10.8 శాతం సేల్స్ పెరిగాయి. 2023 ఫిబ్రవరిలో 3,34,790 కార్లు అమ్ముడైతే, గత నెలలో 3,70,786 కార్లు సేల్ అయ్యాయి.గత నెలలో జరిగిన 3.70 లక్షల కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి వ్యాగన్-ఆర్ 19,412 యూనిట్లతో మొదటి స్థానంలో నిలిచింది. గతేడాది 16,889 యూనిట్లు విక్రయిస్తే, ఈ ఏడాది 15 శాతం గ్రోత్ నమోదైంది.

టాటా మోటార్స్ మైక్రో ఎస్‌యూవీ టాటా పంచ్ రెండో స్థానానికి చేరుకున్నది. 2023 ఫిబ్రవరితో పోలిస్తే 65 శాతం సేల్స్ పెరిగాయి. 2023 ఫిబ్రవరిలో 11,169 యూనిట్లు అమ్ముడైన టాటా పంచ్.. గత నెలలో 18,438 యూనిట్లు అమ్ముడైంది. ఇటీవల మార్కెట్లో ఆవిష్కరించిన ఆల్ ఎలక్ట్రిక్ పంచ్.ఈవీ సేల్స్ తో మొత్తం టాటా పంచ్ కార్ల విక్రయాలు పెరగడానికి కారణం.

గతేడాది ఫిబ్రవరితో పోలిస్తే మారుతి సుజుకి బాలెనో సేల్స్ ఆరు శాతం తగ్గినా.. టాప్-10 కార్ల విక్రయాల్లో మూడో స్థానంలో నిలిచింది. 2023 ఫిబ్రవరిలో 18,592 యూనిట్ల కార్లు అమ్ముడైతే, గత నెలలో 17,517 యూనిట్లు అమ్ముడయ్యాయి. నాలుగో, ఐదో స్థానాల్లోనూ మారుతి సుజుకి డిజైర్, బ్రెజా కార్లు నిలిచాయి. మారుతి డిజైర్ సేల్స్ ఆరు శాతం తగ్గి 15,837 యూనిట్లకు పరిమితమైంది. పెట్రోల్, సీఎన్జీ డ్రైవ్ ట్రైన్ బ్రెజా కార్ల విక్రయాలు గతేడాదితో సమానంగా కొనసాగాయి.

మారుతి సుజుకి ఎర్టిగా ఆరో స్థానంలో నిలిచింది. 2023 ఫిబ్రవరి సేల్స్‌తో పోలిస్తే 140 శాతం గ్రోత్ నమోదైంది. గతేడాది 6,472 కార్లు అమ్ముడైతే, గత నెలలో 15,519 కార్లు సేల్ అయ్యాయి. హ్యుండాయ్ మోటార్స్ క్రెటా 47 శాతం గ్రోత్ నమోదు చేసుకున్నది. ఇటీవల ఆవిష్కరించిన క్రెటా ఫేస్ లిఫ్ట్ సాయంతో గత నెలలో 15,276 క్రెటా ఎస్‌యూవీ కార్లు అమ్ముడయ్యాయి. దేశీయ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా స్కార్పి

# నేడు మక్తల్ లో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ పర్యటన..



మహబూబ్‌నగర్, మార్చి 12:: భీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన సంగంబండ రిజర్వాయర్ కింద లో లెవెల్ లెఫ్ట్ కెనాల్ బండరాయి తొలగించే పనులను ప్రారంభించేందుకు బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మక్తల్ రానున్నారు. సంగంబండ రిజర్వాయర్ వద్ద బండ తొలగింపుతో పాటు పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన హరిత హోటల్ ఏర్పాటు, బోటింగ్ తదితర ఏర్పాట్లపై పరిశీలించి ముంపు బాధితులతో మంత్రులు మాట్లాడనున్నారు.ఇందుకోసం హైదరాబాద్ నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిలు హెలికాప్టర్ లో నారాయణ పేట జిల్లా మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామానికి చేరుకోనున్నారు. సంగంబండ వద్ద ఇవాళ హెలిపాడ్, మక్తల్ ప్రజాదీవన సభ జరగనున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డీఎస్పీ లింగయ్య, సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్య లక్ష్మి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, జి.గోపాల్ రెడ్డి, జి.లక్ష్మారెడ్డి, బోయ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తమాషా కోసం బతుకమ్మ చీరెలు తేలేదు.. కరీంనగర్ కదన భేరిలో కేసీఆర్

కరీంనగర్, మార్చి 12: తమాషా కోసం బతుకమ్మ చీరెలు తేలేదని.. చేనేత కార్మికులకు బతుకునిచ్చేందుకే బతుకమ్మ చీరెలు తెచ్చామని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. కరీంనగర్ కదనభేరి సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చేనేత కార్మికుల కోసం బతుకమ్మ చీరెలు తెచ్చాం. తమాషా కోసం తేలేదు. ఆ నాడు ఉద్యమంలో నేను.. ప్రొఫెసర్ జయశంకర్ సిరిసిల్ల నుంచి పోతుంటే మధ్యరాత్రిపూట కార్ల లైట్లలో గోడలపై ఆత్మహత్యలు చేసుకోవద్దు.. చావు సమస్యలకు పరిష్కారం కాదు అని కనిపించాయి. వాటిని చూసి ఏడ్చినం. 60 స్వతంత్రంలో ఇవాళ చావులు, ఆత్మహత్యల గురించి మాట్లాడుతున్నమంటే సిగ్గుపడాలి. తెలంగాణ వస్తే తప్ప బతకం అనుకున్నం' అని కేసీఆర్ నాటి పరిస్థితులను గుర్తు చేశారు.

ఆ రోజే నేతన్నలను బతికించుకుంటామని చెప్పాం..

'సిరిసిల్లలో ఒకటే రోజు 11 మంది చేనేత కార్మికులు చనిపోతే.. పార్టీ నుంచి రూ.50లక్షలు తెచ్చి మీకు దండంపెడుతం ఓ ఏడాది వరకు సావకుర్రి.. తెలంగాణ వచ్చేదాక బతకండి.. మేం మిమ్మల్ని బతికించుకుంటాం అని చెప్పాం. దాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు వేసుకునే యూనిఫాంలు.. పండుగలకు పేద మహిళలు బట్టలు కొనుగోలు చేయలేని వారి కోసం బతుకమ్మ చీరెలు తెచ్చి అందజేశాం. చేనేత మిత్రలాంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశాం. గత ఏడెనిమిది సంవత్సరాల నుంచి చేనేత కార్మికుల ఆత్మహత్య ఆగిపోయాయి. పవర్‌లూం కార్మికులను కాపాడే ప్రయత్నం చేసినం. ఏం చేసినా ప్రజలను దృష్టిలో పెట్టుకొని.. పేద వర్గాలను, రైతులను దృష్టిలో పెట్టుకొని చేశాం. వ్యవసాయ స్థిరీకరణ ఒక మాటలో చెప్పిన. దేశంలో ఎవరూ పిలువనటువంటి రైతుబంధు అని పేరుపెట్టి రైతుబంధు తీసుకువచ్చాం. 24గంటలు ఫ్రీ కరెంటు ఇచ్చాం. రైతు పండించిన ప్రతి గింజను కనీస మద్దతు ధరకు కొని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు వేశాం. ఈ సదుపాయంతో తెలంగాణ రైతాంగానికి గుండె ధైర్యం వచ్చింది' అన్నారు.

# మేడిగడ్డ కుంగుబాటు బీఆర్ఎస్ ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనం

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని బావ బామ్మర్దులు కేటీఆర్,హరీష్ రావు చూస్తున్నారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ అర్బన్ మండలం అనుపురం,తేట్టకుంట, చీర్లవంచ గ్రామాల్లో గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి, వలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఉన్న సిలిండర్ ధర 10 సంవత్సరాల తర్వాత 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనం అన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకే కేటీఆర్,హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు. మొన్నటి రోజున కేటీఆర్,నిన్నటి రోజున హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని మాట్లాడడం చూస్తే అసలు వారికి బుద్ధుండే మాట్లాడుతున్నారా అని అనిపిస్తుంది అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం చలికాలంలో ఏర్పడిందని, వేసవికాలం అయిపోయి వర్షాకాలంలో వర్షాలు పడకుంటే కరువు వచ్చిందంటే ఒక అర్థం ఉంటుందని కానీ ఇప్పుడు కేటీఆర్, హరీష్ రావు మాటలు చూస్తుంటే అధికారం కోల్పోయి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారన్నారు. మేడిగడ్డలో 7 టీఎంసీల నీటిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడక ముందుకే వదిలిపెట్టారని, ఎన్నికల కంటే ముందు మేడిగడ్డ బ్యారేజ్ కృంగిపోయిందని రిపోర్టు రాగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆగ మేగల మీద తమ లోటుపాట్లు ఎక్కడ బయటపడతాయని భయపడి మేడిగడ్డలోని నీటిని సముద్రంలోకి వదిలేశారన్నారు. సాక్షాత్తు మీ మామ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడని, నేనే ఇంజనీర్ గొప్పలు చెప్పి లక్ష కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. అన్నారం బ్యారేజీలో ఉన్నా నీటిని వాడుకుందామంటే బ్యారేజీ పిల్లర్లలో నుంచి నీరు లీక్ అవడం వలన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వారు డ్యాంలో నీరు నిల్వ ఉంటే అన్నారం బ్యారేజ్ కూడా కుంగిపోతుందని చెప్పడంతో బాధపడుతూ నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు.. దీనంతటికి కారణం మీ నిర్వాకమే అని మండిపడ్డారు. రైతాంగానికి ఇలాంటి ఇబ్బంది తలేత్తకుండా నీరు అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేటీఆర్,హరీష్ రావు వాక్యాలు చూస్తూ ఉంటే వచ్చే వర్షాకాలంలో కూడా వర్షాలు పడకుండా ఉండాలని కోరుకుంటున్నట్లు అర్థమవుతుందన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు రాష్ట్రంలో కృత్రిమ కరువు సృష్టించాలని చూస్తున్నారని అన్నారు. ప్రజలందరూ బిఆర్ఎస్ నాయకుల మాటలు గమనించాలని, వారి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# వృద్ధుడైన మామను చేతి కర్రతో చితకబాదిన కోడలు

## - కోడలిని అరెస్టు చేసిన పోలీసులు

బెంగళూరు మార్చ్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఓ కోడలు క్రూర మృగంలా ప్రవర్తించింది. వృద్ధుడైన తన మామను చేతి కర్రతో చితకబాదింది. ఈ ఘటనలో కోడలిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన కర్ణాటకలోని మంగళూరులో మార్చి 9వ తేదీన చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు చూసింది.వివరాల్లోకి వెళ్తే.. మంగళూరుకు చెందిన పద్మనాభ సువర్ణ(87) అనే వృద్ధుడు కుల్‌శేఖర్ ఏరియాలో నివాసం ఉంటున్నాడు. అయితే పద్మనాభ కోడలు ఉమా శంకరి మార్చి 9వ తేదీన అతనిపై దాడి చేసింది. చేతి కర్రతో విచక్షణారహితంగా చితకబాదింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.వృద్ధుడి కూతురు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తీవ్ర గాయాలపాలైన వృద్ధుడు ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఉమా శంకరిని పోలీసులు అరెస్టు చేశారు. అట్టవార్‌లోని ఎలక్ట్రిసిటీ ప్రొవైడర్ కంపెనీలో ఉమా ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఉమాపై కఠిన చర్యలు తీసుకోవాలని పద్మనాభ కూతురు డిమాండ్ చేసింది.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపిన కళాకారులు



రాజన్న సిరిసిల్ల, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి): ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య, వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ కళాకారులు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన శివార్చన సాంస్కృతిక కార్యక్రమంలో శివసాక్షాత్కారం నాటకప్రదర్శన, మహిళా కళాకారుల కోలాట ప్రదర్శనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కళాకారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి, గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, జిల్లాప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సేవాసంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, సేవాసంస్థ ప్రధానకార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, పడిగెల స్వప్న, కల్లెడ నర్సవ్వ, యెల్ల లత, పందిరి విజయ, పల్లికొండ రుక్మిణి, పల్లికొండ సుమలత, పల్లికొండ లక్ష్మి, పల్లికొండ పద్మ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# జిల్లా జైలులో ముస్లిం ఖైదీలకు ఇఫ్తార్.. జానిమాజ్.. నమాజ్ టోపి.. తస్బీ.. ఖురాన్ పంపిణీ

## -గత 26సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ నేతల ఔదార్యం



కరీంనగర్, మార్చి 12: (నేటినిజం ప్రతినిధి) జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తూ.. ఉపవాస దీక్షలు (రోజా ) చేపడుతున్న ముస్లిం ఖైదీలకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సూచనల మేరకు మంగళవారం ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు, ఖైదీల ఇఫ్తార్ కోసం పండ్లు, డ్రైఫ్రూట్స్, నమాజ్ కోసం జానిమాజులు, టోపీలు, తస్బీహ్, సూరే యాసిన్, సూరే రహమాన్, ఖురాన్ మజీద్ లను పంపిణీ చేశారు. జిల్లా జైలు పర్యవేక్షకుడు సమ్మయ్యకు, జైలర్ రమేశ్ లకు ఈ సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి మాట్లాడుతూ తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచనల మేరకు గత 26 సంవత్సరాలుగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఖైదీలకు ఇఫ్తార్ సామాగ్రి, నమాజ్ ఆచరించడం కోసం సామాగ్రి, ఖురాన్ లను అందిస్తున్నామన్నారు. ఇదే కాకుండా రంజాన్ పర్వదినం ఈదుల్ ఫితర్ సందర్భంగా కుల మతాలకు అతీతంగా యావత్తు ఖైదీలకు, జైలు సిబ్బంది 650 మందికి చికెన్ బిర్యానీ, షీర్ ఖుర్మా సెమియాలను పంపిణీ చేస్తున్నామన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం పార్టీ అభివృద్ధి కోసం, నాయకుల కోసం పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఖైదీలకు, ముస్లిం సమాజానికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ముస్లిం సమాజానికి పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంజాన్ మాసంలో చెడును పారద్రోలి.. మంచిని ప్రసాదించాలని, ఎంఐఎం దేశ వ్యాప్తంగా విస్తరించి, విజయం సాధించాలని, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వాన్ని ప్రజలు బల పర్చాలని అల్లాహ్ ను వేడుకున్నారు. ఎక్కువ సమయం ఫోన్లలో కాకుండా ప్రార్థనల్లో గడపాలని ముస్లిం యువతకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, ఇబ్రహీం, కార్పొరేటర్ శర్ఫుద్దీన్, నాయకులు కరీంఖాన్, సాజిద్, సాజిద్ మాజిద్, బాస్, ఇస్మాయిల్, ఇలియజ్, అల్మాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల, బాలికల రక్షణ కొరకే షీటీమ్

## -జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా
## -ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలి
## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి): మహిళలు,బాలికలు,విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.

జిల్లాలో ఈ సంవత్సరంలో షీ టీమ్స్ బృందాలు ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని, విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. గత నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 03 ఎఫ్ఐఆర్ లు, 01 పెట్టి కేసులు లు నమోదు చేయడం జరిగిందన్నారు. మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలు వల్ల తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎవరైనా ఆకతయిలు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.

# నేడు, రేపు ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం, మార్చి 12:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 13,14వ తేదీల్లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ, చౌటపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయగూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లి లోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీన... కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ప్రధాని మోదీ ఏపీ పర్యటన ఖరారు..17 న చిలకూరిపేటలో ఉమ్మడి సభ

అమరావతి, మార్చి 12:ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 17న ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారయ్యింది. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేనల మధ్య పొత్తులు ఖరారు అయిన తరువాత తొలిసారిగా మోదీ ఏపీ లో పర్యటించనున్నట్లు ప్రధాని కార్యాలయం నుంచి చంద్రబాబు కు సమాచారాన్ని పంపింది.

ఈనెల 17న చిలకలూరిపేట లో జరిగే ఉమ్మడి బహిరంగ సభలో మోదీ, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పాల్గొననున్నారు. చిలకలూరిపేట మండలం బొప్పూడిలో జరిగే సభకు లక్షలాది సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా మూడు పార్టీలు ఈ పాటికే సన్నద్ధమయ్యాయి. మంగళవారం టీడీపీ, బీజేపీలకు చెందిన నాయకులు సభాస్థలాన్ని పరిశీలించారు.

# ఎంపీ బండి సంజయ్ కృషితో 14 లక్షలు విడుదల

## -సంకెపల్లిలో సీసీ రోడ్లు, డ్రైనేజిలకు భూమి పూజ



పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన 14 లక్షల రూపాయల ఎంపీ నిధులతో వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణంకు ఎంపీటీసీ బుర్ర లహరిక శేఖర్ గౌడ్ మంగళవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిటిసి బుర్ర లహరిక శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సంకేపల్లి గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గతంలో కూడా నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్న బండి సంజయ్ కుమార్ కి సంకేపల్లి గ్రామ ప్రజల పక్షాన, భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెకర్ల లక్ష్మణ్, జింక శ్రీనివాస్, నాగుల రాము, బూత్ అధ్యక్షులు నాగుల సురేష్, సిల్వేని ప్రశాంత్, నాగుల పూర్ణచందు, మండల కార్యదర్శి జింక శేఖర్, గౌడ సంఘము అధ్యక్షుడు దశగౌడ్, జింక ఎల్లయ్య, జింక చందు,మచ్చ తిరుపతి,మరవేణి బాలయ్య, చెపురి మనోహర్, మరవేణి దుర్గయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కలలు సాకారం

## - కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, మార్చి 12:(నేటినిజం ప్రతినిధి): ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కలలు సాకారం అవుతున్నాయని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆయన కొణిజర్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కాంగ్రెస్ తెచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన వాళ్లు ఇట్టి పథకాన్ని, రేషన్ కార్డ్ వున్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం మొదటగా భద్రాచలంలో ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక ఏడాదిలో 4,16,500 ఇల్లు లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ తెచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని అన్నారు. త్వరలోనే ప్రభుత్వ మార్గదర్శకాలు, లబ్దిదారుల ఎంపిక. ప్రతి నియోజకవర్గంలో 3500 గృహాలు మంజూరు చేస్తారన్నారు.

# మహీంద్రా యూనివర్సిటీలో24న అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష

Mahindra University
Global Thinkers. Engaged Leaders.

హైదరాబాద్, మార్చి 11:అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టిడిసిప్లినరీ విద్యా సంస్థలలో ఒకటైన మహీంద్రా యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష ఈనెల 24న నిర్వహించనుంది. రాబోయే విద్యా సంవత్సరానికి ఈ లా ప్రవేశ పరీక్ష (ములెట్ 2024) ప్రకటించింది. బీఏ, ఎల్ఎల్ బీ (ఆనర్స్), బీబీఏ, ఎల్ఎల్ బీ (ఆనర్స్) సమీకృత ఐదేళ్ల ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి గేట్‌వేగా ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ లా డీన్ డాక్టర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్‌లు న్యాయ విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి కార్పొరేట్ చట్టం, వ్యాపార చట్టం, క్రిమినల్ చట్టం, అంతర్జాతీయ చట్టం, మేధో సంపత్తి చట్టం, పౌర, సాంకేతిక చట్టం, ప్రైవేట్ చట్టం, పబ్లిక్ వంటి క్లిష్టమైన రంగాలలో నైపుణ్యం కలిగిన న్యాయ నిపుణుల సమూహాన్ని పెంపొందించడానికి రూపొందించబడ్డాయని తెలిపారు.బీబీఏ, ఎల్ఎల్ బీ (ఆనర్స్) పాఠ్యాంశాలు మేనేజ్‌మెంట్ స్టడీస్, లా కలయికను తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, బీఏ ఎల్ఎల్ బీ (ఆనర్స్) ప్రోగ్రామ్ క్రమశిక్షణా విధానాన్ని అవలంబిస్తుందన్నారు. వ్యాజ్యం, న్యాయవ్యవస్థ, విద్యావ్యవస్థ, కార్పొరేట్ న్యాయ సలహా, ఇమ్మిగ్రేషన్, పబ్లిక్ ఇంటర్నేషనల్ లా, ప్రైవేట్ ఇంటర్నేషనల్ లా, పాలసీ ఎంగేజ్‌మెంట్ కలిగి ఉన్న చట్టపరమైన అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించడానికి ఈ విధానం స్కూల్ ఆఫ్ లాని అనుమతిస్తుందని తెలిపారు. మా పాఠ్యాంశాలు అకడమిక్ కాఠిన్యాన్ని పరిశ్రమల ఔచిత్యంతో మిళితం చేస్తాయన్నారు. అనుభవపూర్వక అభ్యాసానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విభిన్న డొమైన్‌లలో రాణించగల భవిష్యత్తు న్యాయ నిపుణులను గుర్తించడంలో ఒక ముందడుగు అన్నారు. లా అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల కోసం 180 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు 12వ తరగతిలో కనీసం 60 శాతం మార్కులు ఉండాలన్నారు. అభ్యర్థులు ఇంగ్లీష్, లాజికల్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, మ్యాథమెటిక్స్, లీగల్ రీజనింగ్‌లో ప్రావీణ్యాన్ని అంచనా వేసే 90 ప్రశ్నలు ఉంటాయన్నారు. ప్రతి తప్పు జవాబు కు 0.25 మార్కుల కోత ఉంటుందన్నారు.

# వినియోగదారుల భద్రతపై అవగాహన- 15 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈఈఎస్టీ




హైదరాబాద్, మార్చి 11:ఎలివేటర్, ఎస్కలేటర్ వినియోగదారులలో భద్రతాపరమైన అవగాహన కల్పించే లక్ష్యంతో స్వచ్ఛంద, విద్యా ట్రస్ట్.. ఎలివేటర్, ఎస్కలేటర్ సేఫ్టీ ట్రస్ట్ (ఈఈఎస్టీ)పదిహేను సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది పాఠశాలలు, ఆసుపత్రులు, మాల్స్, హౌసింగ్ సొసైటీలలో భద్రతా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నాలుగు లక్షల యాభై వేల మందికి అవగాహన కల్పించింది. దీని భద్రతా మాడ్యూల్ 'ది సేఫ్ - టీ రైడర్' వీడియో ఎనిమిది భాషల్లోకి డబ్ చేశారు. ఇంగ్లీష్, బెంగాలీ, గుజరాతీ, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం, తెలుగు భాషలలో కలవు. దీనికి మద్దతు ఇచ్చిన ఎలివేటర్ కంపెనీలు.. జాన్సన్ లిఫ్ట్‌లు, ఓటీస్ ఎలివేటర్లు, టీకే ఎలివేటర్ ఇండియా, సిటీ లిఫ్ట్‌లు, ఫుజిటెక్ ఇండియా, హిటాచీ లిఫ్ట్‌లు, షిండ్లర్ ఇండియా, తోషిబా జాన్సన్ ఎలివేటర్స్ ఇండియా ఉన్నాయి. ఈ సందర్భంగా జాన్సన్ లిఓ?ట్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జేకే జాన్ మాట్లాడుతూ ఈఈఎస్టీ ప్రజలకు, ముఖ్యంగా చిన్న పిల్లలకు లిఫ్ట్‌లు, ఎస్కలేటర్‌లను సురక్షితంగా ఉపయోగించడంపై అవగాహన కల్పించడంలో ఎనలేని కృషి చేస్తుందన్నారు. నిర్మాణాత్మక పద్ధతులు, ప్రక్రియను అందిస్తుందన్నారు. దైనందిన జీవితంలో రవాణా పరికరాలు సర్వసాధారణంగా మారుతున్నాయన్నారు. వీటి , సురక్షితమైన, సరైన ఉపయోగంపై తెలుసుకోవడం చాలా అవసరమన్నారు.

ఈ సందర్భంగా ఓటీఐఎస్ ఇండియా ప్రెసిడెంట్ సెబి జోస్ఫ్ మాట్లాడుతూ జీవితం విలువైనది, భద్రత అమూల్యమైనదని తెలిపారు. గత 15 ఏళ్లుగా భద్రతను ప్రోత్సహించడంలో ఎలివేటర్ పరిశ్రమకు అందిస్తున్న అద్భుతమైన సేవ అభినందనలు తెలిపారు. భారతదేశంలో ప్రారంభమైనప్పటి నుంచి ఈఈఎస్టీతో కలిసి ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. సంవత్సరాలుగా లక్షా ముప్పై వేల మంది విద్యార్థులను ఎలివేటర్ భద్రతను వ్యాప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా టీకే ఎలివేటర్ ఇండియా సీఈవో, ఎండీ మనీష్ మెహన్ మాట్లాడుతూ ఎలివేటర్, ఎస్కలేటర్ సేఫ్టీ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. టీకే ఎలివేటర్, ఈఈఎస్టీ సంవత్సరాలుగా అనేక సేఫ్టీ అవేర్ నెస్ ప్రోగ్రామ్‌లకు సహకరించాయన్నారు. పిల్లలు, పెద్దలకు వివిధ మొబిలిటీ ఉత్పత్తులను సురక్షితంగా ఉపయోగించాలో తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎలివేటర్ వరల్డ్ ఇంక్ ఎడిటర్ ఉ పబ్లిషర్ రిసియా మాట్లాడుతూ ఒరిజినల్ సోర్స్ నుంచి 'సేఫ్ - టీ రైడర్' ప్రోగ్రామ్‌ను కలిగి ఉన్న దేశాలు భారతదేశం, కెనడా మాత్రమేనన్నారు. ఇది ఎనిమిది భాషల్లో అందుబాటులో ఉండటం అద్భుతమన్నారు.

**IN THE COURT OF THE HONORABLE 1st ADDL CHIEF JUDGE. AT : SECUNDERABAD. O.P.NO 196 of 2023.**

Between;
V. Swapna ...Petitioner.
AND
Raj Kumar & Others …Respondents.

TO, R1
1. Raj Kumar
S/o. Naval Singh
R/o. H.No. 1-7-1164
Advocates Colony,
Hunter Road,
Hanmakonda,
Warangal
Telangana- 506 001.

Please take notice that the above petitioner have filed the above O.P. for compensation for the damages caused to the KIA SONET CAR B.NO- TS 11 EW 4414, in R.T.A, against you and other Respondents. The above case is posted on **19-03-24,** for your appearance at about 10-30 A.M before the above said court. Hence you are hereby called upon to appear before the above said court on the above said time personally or through your counsel. If you are failed to appear the matter will be decided in your absence.

( By the order of the court )

**Sri.K.Chandrashekar,**
Advocate
Secunderabad.
Ph-9290997676.

# గీతాంజలికి రూ.20 లక్షల నష్ట పరిహారం..ప్రకటించిన జగన్

అమరావతి, మార్చి 12: తెనాలి యువతి గీతాంజలి విపక్షాల ట్రోలింగ్ కారణంగానే బలవన్మరణం చెందిందంటూ అధికార వైసీపీ తీవ్ర ఆరోపణల నేపథ్యంలో సీఎం జగన్ స్పందించారు. గీతాంజలి ఆత్మహత్య తనను తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ఈ మేరకు ఏపి సిఎంవో కార్యాలయం ఒక ప్రకటన నేడు విడుదల చేసిది.. గీతాంజలి కుటుంబాన్ని ఆదుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు.. ఆడపిల్లల గౌరవ ప్రతిష్ఠలకు, మర్యాదలకు భంగం కలిగించే ఏ ఒక్కరినీ కూడా చట్టం వదిలిపెట్టదని జగన్ హెచ్చరించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.